నవతెలంగాణ 1
రంగారెడ్డి - వికారాబాద్
శుక్రవారం 23 జూన్ 2023


అమరులకు ఘన నివాళి

- ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ముగింపు



నవతెలంగాణ-ఆదిభట్ల

తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అమరులకు మనం ఎల్లప్పుడూ ఋణపడి ఉంటామని ఆదిభట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ కొత్త ఆర్థికప్రవీన్‌గౌడ్, కమిషనర్ అమరేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అమరుల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా అమరులకు నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అమరుల త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కోరే కలమ్మ జంగయ్య, వార్డు కౌన్సిలర్ నల్లవోలు లావణ్య కంతి సంధ్య, మర్రి అర్చన, నారాని సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.





శ్రీలక్ష్మి గణపతి మెడికల్ క్లినిక్‌పై చర్యలు తీసుకోవాలి

- మెడికల్ సర్టిఫికెట్ లేకుండా వైద్యం
- మూడేండ్లుగా అమాయక ప్రజలకు ఫేక్ వైద్యం
- జిల్లా వైద్యాధికారి ఫిర్యాదు చేసిన స్థానికులు

నవతెలంగాణ-షాద్‌నగర్



వైద్య విద్య అర్హత లేని ఫేక్ డాక్టర్ నడిపిస్తున్న శ్రీలక్ష్మి గణపతి మెడికల్ క్లినిక్‌పై చర్యలు తీసుకోవాలని స్థానికులు రంగారెడ్డి జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేశారు. షాద్‌నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీలో మూడేండ్లుగా శ్రీలక్ష్మి గణపతి మెడికల్ షాపులో ఎలాంటి విద్య అర్హత లేని వ్యక్తి క్లినిక్ నడిపిస్తున్నాడని స్థానికులు వాసుదేవ్ తెలిపారు. కేవలం పదో తరగతి ఉత్తీర్ణతతో అనేక మందికి వైద్యం చేస్తున్నాడని తెలిపారు. ఇదే విషయంపై వైద్యశాఖ ఉన్నతాధికారులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాసుదేవ్ ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ వైద్యులు చేసే వైద్యంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని చెప్పారు. దీనిపై జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఇప్పటికైనా డీఎమ్‌హెచ్‌వో స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

- చైర్‌పర్సన్ అనూరాధ రాంరెడ్డి



నవతెలంగాణ-తుర్కయాంజల్

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలు మరువలేనివని, వారి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనూరాధరాంరెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని రగన్నగూడా వార్డ్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సావాల చివరి రోజైన అమరుల సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం అమరులకు నివాళులర్పించారు. పురపాలికలో కొత్తగా కొనుగోలు చేసిన ఫాగింగ్ ఆటోలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సాబెర్ అలీ, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

సూర్యచంద్రులు ఉన్నంత వరకూ

అమరుల త్యాగాలు గుర్తుంటాయి

- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి
- వికారాబాద్‌లో అమరవీరుల స్థూపం ఆవిష్కరణ
- ఘనంగా సంస్మరణ దినోత్సవం
- హాజరైన కలెక్టర్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

సూర్యచంద్రులు ఉన్నంత వరకూ తెలంగాణ అమరుల త్యాగాలు గుర్తు ఉంటాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ వేడుకల్లో భాగంగా అమరుల సంస్మరణ దినోత్సవం గురువారం నిర్వహించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపాన్నిమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముగింపు రోజున అమరవీరులకు నివాళులు అర్పిస్తున్నట్టు తెలిపారు. అమరుల త్యాగం వేల కట్టలేనిదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నగరం నడిబొడ్డున అతి పెద్ద అమరుల జ్యోతిని ఏర్పాటు చేసిట్టు తెలిపారు. అమరుల ఆశయాల సాధన కోసం కృషి చేస్తామన్నారు. ఉద్యమంలో బిడ్డలను కోల్పోయినతల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల బాధ వర్ణనాతీతమని, వారి రుణం తీర్చలేనిదన్నారు. నాడు స్వర్గీయ ఇంద్రన్న జై తెలంగాణ అని తన కార్ మీద రాయించుకొని తిరిగారని, అందరిని ఏకతాటిపైకి తేవాటానికి కృషి చేశారన్నారు. నాడు వికారాబాద్‌లో జరిగిన పోరును గుర్తు చేసుకొని, బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, ఇతర జేఏసీ నేతలను మంత్రి అభినందించారు. జడ్పీచైర్సన్ సునీతామహేందర్‌రెడ్డి మాట్లాడుతూ అమరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. స్వరాష్ట్రంలో వారి ఆశయాలు నెరవేరుతున్నాయని అన్నారు. ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ అమరుల త్యాగాలు చిరస్మరణీయం అన్నారు. స్థూపం నిర్మాణానికి కృషి చేసిన కలెక్టర్ నారాయణరెడ్డి, కాంట్రాక్టర్ వేణుని అభినందించారు. ఈ సందర్భంగా అమరుల కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి, ఎమ్మెల్యేలు, అధికారులు భోజనం చేశారు. వారికి మంత్రి స్వయంగా వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ సునీతమహేందర్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ మెతుకు ఆనంద్, కాలే యాదయ్య, పట్నం నరేందర్ రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డి, కొప్పుల మహేశ్వర రెడ్డి , బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్, ప్రజాప్రతినిధులు, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.









జడ్పీచైర్‌పర్సన్ వర్సెస్ సీఈవో

- సీఈవోపై ఫైర్ అయిన చైర్‌పర్సన్
- ప్రోగ్రాంకు ఏర్పాట్లు చేయకుండా ఏమీ చేస్తున్నారని మండిపాటు
- 'నేను మీ కోసం వెయిట్ చేయాలా' అంటూ నిలదీత
- రంగారెడ్డి జిల్లా అమరవీరుల సంస్మరణ సభ సందర్భంగా ఘటన

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ అనితాహరినాథ్‌రెడ్డి జడ్పీ సీఈవో దిలీప్‌కుమార్‌పై ఫైర్ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా జడ్పీ కార్యాలయంలో అమరు వీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్, సీఈవో మధ్య మాటల యుద్ధం జరిగింది. ఇరువురు మధ్య జరిగిన సంభాషణ వారి మాటల్లోనే..

చైర్‌పర్సన్ : కార్యక్రమం ఏర్పాట్లు చేయకుండా ఏమీ చేస్తున్నావ్.. నీ సొంత పనులు పెట్టుకుని నన్ను ఎందుకు ప్రొగ్రాంకు పిలిచారు.

జడ్పీ సీఈవో : హెడ్ ఆఫీసు నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో ఉన్నా మేడం.

చైర్‌పర్సన్ : నేను మీ కోసం వెయిట్ చేయాలా..?

సీఈవో : లేదు మేడం ప్రొగ్రాంకు ఏర్పాట్లు చేశాం. మీరు వెళ్లొచ్చు.

చైర్‌పర్సన్ : మీరు అటెండ్ అవడం లేదా..?

సీఈవో : వీడియో కాన్ఫరెన్స్ కంప్లీట్ చేసుకోని వస్తా..

చైర్‌పర్సన్ : వీడియో కాన్ఫరెన్స్ ఉంటే ఇక్కడికి ఎందుకు వచ్చారు. బాధ్యత ఉండాలి కాదా.

సీఈవో : మేడం ప్రొగ్రాం కోసం వీడియో కాన్ఫరెన్స్ నుంచి డిస్‌కనెక్ట్ అయ్యాను.

చైర్‌పర్సన్ : మరి ఇక్కడ ఏమీ చేస్తున్నావ్.. వెళ్ల ప్రొగ్రాం ఏర్పాట్లు చేయిపో..

సీఈవో : నడవండి మేడం వెళ్లదాం.. ప్రొగ్రాం ఏర్పాట్లు రెడీగా ఉన్నాయి..

ఇలా జడ్పీ కార్యాలయంలోని జడ్పీ చైర్‌పర్సన్ ఛాంబర్‌లో ఇరువురి మధ్య ఘాటుగా సంభాషణ సాగింది. సీఈవో వ్యహరించిన తీరుని చూసి జడ్పీ చైర్‌పర్సన్ అగ్రహా నికి గురయ్యారు. అయితే కొంత కాలంగా జడ్పీ సీఈవో వర్సెస్ జడ్పీ చైర్‌పర్సన్ అన్నట్టు వ్యవహారం కొనసాగుతోం ది. అమరుల సంస్మరణ సభలో వీరి మధ్య జరిగిన సంభాషణతో ఇది తేటతెల్లమైంది. వీరి వ్యవహారాన్ని చూసి జడ్పీ సభ్యులు నివ్వెరపోయారు.

అమర వీరులకు ఘనంగా నివాళి



- తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల త్యాగం మరువలేనిది
- జడ్పీ చైర్‌పర్సన్ తీగాల అనితాహరినాథ్‌రెడ్డి
- ఘనంగా అమరుల సంస్మరణ సభ

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల త్యాగం మరువలేనిదని, 1200 అమరుల త్యాగఫలమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, వారి ఆశయ సాధానకు అందరు కృషి చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ తీగాల అనితాహరినాథ్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా గురువారం అమరుల సంస్మరణ దినోత్సవాన్ని రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్‌పర్సన్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్పీటీసీ సభ్యులు, జడ్పీ అధికారులు, సిబ్బంది పాల్గొని అమరువీరుల స్థూపానికి పూలామాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పట్టువీడని విక్రమార్కుడులా తెలంగాణ సాధించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడమే కాకుండా తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ అభివృద్ధికి సైతం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు సైతం సీఎం అండగా నిలిచారన్నారు. అమరుల త్యాగాలు మరువలేనివని.. వారి ఆశయ సాధనకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రతి రంగంలో తెలంగాణ నెంబర్ స్థానంలో నిలిచిందన్నారు. ఇదే ఒరవడితో తెలంగాణ మరింత అభివృద్ధి సాధిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు, ఎంపీపీలు, జడ్పీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జంట హత్యల కేసులో సైకో కిల్లర్ అరెస్ట్

- ఇప్పటివరకు 8 మందిని హత్య చేసిన సైకో కిల్లర్
- రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి



నవతెలంగాణ- రాజేంద్రనగర్

కాటేదాన్‌లో సంచలనం సృష్టించిన జంట హత్యల కేసును పోలీసులు 24 గంటల్లో ఛేదించారు. ఈ జంట హత్యలు చేసిన సైకో కిల్లర్‌ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ జగదీశ్వర్ రెడ్డి మీడియాకు వివరాలను వెల్లడించారు. బుధవారం కాటేదాన్ దుర్గానాథ్ చౌరస్తాలో నిద్రిస్తున్న ఇద్దరు వ్యక్తులను కొండరాయితో మోది దారుణంగా హత్య చేశారు. అయితే అక్కడ పరిసర ప్రాంతంలో ఉన్న సీసీ టీవీ ఫుటేజ్ క్షుణ్ణంగా పరిశీలించగా ఘటనా స్థలంలో దొరికిన కొన్ని ఆధారాలతో ఈ హత్య చేసింది సైకో కిల్లర్ ప్రవీణ్‌గా గుర్తించారు. గురువారం ఉదయం అతని లక్ష్మీగూడాలో అదుపులోకి తీసుకొని విచారించగా ఆ ఇద్దరినీ చంపింది తనేనని ఒప్పుకున్నాడు. అదేవిధంగా ఈనెల ఏడవ తేదీన బుద్వేల్ రైల్వే స్టేషన్ ప్రాంతంలో రోడ్డు పక్కన నిద్రిస్తున్న ఒక వ్యక్తిని బండరాయితో మోది హత్య చేసింది కూడా ఇతనే. కేవలం వారి వద్ద ఉన్న డబ్బుల కోసం మాత్రమే హత్యలు చేశాడు. ఇతడు గతంలో ఒకేరోజు ముగ్గురిని హత్య చేసిన సంఘటనలో పదేండ్లు జైలు శిక్ష అనుభవించి ఇటీవలే విడుదలయ్యాడు. ఇప్పటివరకు వరకు అతను మొత్తం ఎనిమిది మందిని హత్య చేశాడు. మద్యానికి బానిసై డబ్బుల కోసం నిద్రిస్తున్న వారిని చంపడం ఒక అలవాటుగా చేసుకున్నాడు. ఈ సైకో కిల్లర్ బయట ఉంటే అత్యంత ప్రమాదకరమని డీసీపీ తెలిపారు. 2011లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులను భర్తను హత్య చేసి, భార్యపై లైంగికదాడి చేసి వారి కొడుకుని గొంతు నులిపి చంపిన ఘటన ఘటనలో శిక్ష అనుభవించాడు. బయటకు వచ్చి మళ్లీ ఇలాంటి సంఘటనలకు పాల్పడుతూ ఉన్నాడు. ప్రస్తుతం ఇతడు లక్ష్మీగూడాలో అతని తల్లి వద్ద ఉంటున్నాడు. రోడ్డు పక్కన నిద్రిస్తున్న వారిని టార్గెట్‌గా చేసుకొని హత్యలకు పాల్పడుతున్నాడు. మూడు మర్డర్ కేసులలో అతనికి శిక్ష పడే విధంగా అన్ని ఆధారాలు సేకరిస్తున్నామని డీసీపీ తెలిపారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా అతనికి త్వరగా శిక్ష పడే విధంగా చేస్తామని అన్నారు. అదేవిధంగా రిమాండ్ తరలించిన తర్వాత కస్టడీలోకి తీసుకొని పూర్తిస్థాయిలో విచారించి మరేమైనా నేరాలకు పాల్పడడ్డ అని విచారిస్తామని ఆయన తెలిపారు. నిందితుడిపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ జంట హత్య కేసును త్వరగా ఛేదించినందుకు మైలార్దేవ్‌పల్లి పోలీసులను ఈ సందర్భంగా డీసీపీ అభినందించారు. ఈ సమావేశంలో రాజేంద్రనగర్ ఏసీపీ గంగాధర్, సీఐ మధు, ఎస్సైలు పాల్గొన్నారు.



అమ్మవారికి బోనాలు సమర్పణ



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపా లిటీ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాస తొలి బోనాన్ని తూర్కయంజాల్ కట్టమైసమ్మ ఆలయంలో దేవతకు సాంప్రదాయ భద్దంగా కుమ్మరులు గురువారం ఘనంగా బోనాలు సమర్పించారు. ఆషాడ మాసం సందర్భంగా ఎప్పటిలాగే ప్రతి సంవత్సరం నిర్వహించే తొలి బోనాలను అత్యంత భక్తి శ్రద్దలతో అంగ రంగ వైభవంగా నిర్వహించా రు. వండిన పదార్థాలు మట్టి కుండలో పెట్టి అమ్మవారికి సమర్పించడం ఆచారమని కత యుగం నుండి నేటి వరకు అమ్మవారికి మట్టికుండలో బోనం సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని సంఘం అధ్యక్షులు కామిశెట్టి కృష్ణ, ప్రధాన కార్యదర్శి మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి కామిశెట్టి యాదగిరి, మల్లేష్, అశోక్ కుమార్, శ్రీశైలం, రవిదాసు, ఆనంద్, రామకృష్ణ, సంఘం సభ్యులు కామిశెట్టి దాసు, కాని శెట్టి సాంబయ్య, కామిశెట్టి రవి. కామిశెట్టి

PUBLIC NOTICE

The General public is herchy informed that our clinet Shriram Finance Limited Ibrahimpatnam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Smt. Jilla Srija, W/o, G.Praveen Kumar,** approached our client for finance and accepted to deposit her title deeds in respet of her property i.e. All that the piece and parcel of Demolished house bearing No.11-64 part, admeasuring 54 Sq.yards or 45.14 Sq.mtrs, Situated at Ibrahimpatan Village, Ibrahimpatnam Mandal, Ranga Reddy District, under Ibrahimpatnam Municipality and Bounded as follows:NORTH:House of A.Pentamma & S.Gandaiah
SOUTH:Open Place of M.Saritha
EAST:House of M.Jangaiah & G.Ramchander
WEST:Road

towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.SRINIVAS RAO
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hderabad - 500 039
Cell : 9948104019

IN THE COURT OF THE M.A.C.T CUM II ADDL.DIST.JUDGE AT MAHABUBNAGAR I.A.NO. OF 2023 IN O.P.NO. 188 OF 2021

Between:
Gounikadi Kurumanna & another ...Petitioners
AND
Bashir Shaik and others ....Respondents

To,
Syed Shadulla, S/o. Guda Sahab Syed, aged not known, but major, Occ: Owner of DCM bearing No.TS -07-UE-3036, R/o.P.No.798, Brundhavan Colony, Hayath Nagar, Rangareddy District. Respondents.2

NOTICE

Take notice of the fact that the above O.P.filed for compensation U/s.166 M.V. Act, 1988 against you and two others and it is posted on 04-07-2023 for your appearance, in case you failed to appear before this Hon'ble court on 04-07-2023 at 10.30 AM in person or through advocate, the case will be decided as expate against you.

//BY ORDER OF THE COURT//

S.GOVIND RAJ
Advocate
D.No.5-4-1/A
Shiva Shakthi Nagar,
Mahabubnagar Town & District
Cell: 98493 46377

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE VIKARABAD DISTRICT AT: VIKARABAD O.S. No. 391 OF 2021

BETWEEN:
SMT. DUDYALA VENKATAMMA AND ANOTHER ...PLAINTIFFS
AND
SMT. BAKAPURAM BALAMMA AND OTHERS ...DEFENDANTS
D:9. SMT. P. RAMULAMMA, W/o. Sayana, Aged: 68 years, Occ: House hold, R/o. 4-1-685/3, Basawanna Colony, DIET, Vikarabad, Vikarabad District

NOTICE

Please take notice that the above named plaintiffs have filed the above suit for Partition and Declaration in respect of land in Sy.No. 163/A measuring Ac. 8-03 gts and in Sy.No. 167/A measuring Ac. 1-36 gts, situated at Madgul Chittempalli village, Vikarabad Mandal and District against you and other defendants on the file of this Hon'ble Court, Vikarabad. Along with the said suit, the petitioner has also filed an I.A.No. 468/2015 for ad interim injunction from alienating the petition schedule property against the defendant No.2 to 4 and 9. The above case is posted for your appearance before this Hon'ble Court since the date of the filing of the suit. Therefore, you are hereby to appear before the above said Hon'ble Court on. 04.07.2023 at 10.30 am either in person or through your counsel failing which the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//
CHOWDARY YADAVA REDDY
(COUNSEL FOR PLAINTIFFS)

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Shivam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Smt. Jatoth Rangi, W/o. Jatoth Harya**, approached our client for finance and accepted to deposit her title deeds in respet of her property i.e. All that the house No.2-86-1, admeasuring 121 Sq.yards or equivalent to 101.17 Sq.mtrs, having its plinth area 1071 Sq.feet with RCC Roof, Situated at Dadpally Village, Manchal Mandal, Ranga Reddy District, under G.P. Dandpally, Assesment No.269 and Bounded as follows:-
NORTH:Road
SOUTH:House of J.Chandu
EAST:House of J.Gotya
WEST:House of J.Kasna

towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within days from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.SRINIVAS RAO
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hderabad - 500 039
Cell : 9948104019

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Shivam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Challa Srinivas Reddy. S/o. Challa Raguma Reddy,** approached our client for finance and accepted to deposit his title deeds in respet of his property i.e. All that the Open Plot No.127 Northern part, admeasuring 100 Sq.yards or equivalent to 83.61 Sq.mtrs, in Survey No.228 and 235, Situated at Kammaguda H/o. Turkayamjal Village, Abdullapurmet Mandal, Ranga Reddy District and Bounded as follows:-
NORTH:Plot No.128
SOUTH:Plot No.127 Southern Part
EAST:Neighbours Land
WEST:25 Wide Road

towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 3 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.SRINIVAS RAO
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hderabad - 500 039
Cell : 9948104019

PUBLIC NOTICE

the general public are hereby informed that Sri **Sukkula Raghavender Goud S/o S.Ramachandraiah Goud** has approached M/s Shriram Finance Ltd, Ameerpet Branch, Hyderabad for depositing her title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) Seven days from today, failing which the loan amount will be sanctioned to Sukkula Raghavender Goud S/o S.Ramachandralah Goud and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the part and parcel of house bearing no-3-08 admeasuring the area of 85.61 Sq.Yards, equivalent to 71.58 Sq.Mtrs consisiting of RCC slab with plinth area of 555.75 Sq.ft Situated at Chowlapally (East) (Village & Grama Panchayat), Keshampet (Mandal), Rangareddy District. and Bounded as Follows:NORTH: House of Balraj, SOUTH: Road
EAST: Road, WEST : open place of K.Sharanappa

For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29
Mob:-9849091266

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Ibrahimpatnam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Vannadapu Shankaraiah, S/o. V.Shivaramulu,** approached our client for finance and accepted to deposit his title deeds in respet of his property i.e. All that the piece and parcel of Open Plot No.42, admeasuring 200 Sq.yards or 167.22 Mtrs, in Survey No.299 and 427,Vinayaka Nagar Sector-I, Situated at Yacharam Village, Yacharam Mandal, Ranga Reddy District, under Yacharam Grampanchayath and Bounded as follows:-
NORTH:Plot No.43
SOUTH:33' Wide Road
EAST:Plot No.29
WEST:33' Wide Road

towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.SRINIVAS RAO
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hderabad - 500 039
Cell : 9948104019

PUBLIC NOTICE

The general public hereby informed that **BADALA SUDHARSHAN S/O. BADALA BALRAJ,** aged about 36 years, Occ: Business R/o. H.No.13-3-1087/124, Magbara, Jiyaguda, Asifnagar, Hyderabad-500006., has approached the Shriram Finance Ltd., has approached the Shriram Finance Ltd., Ameerpet Branch, Hyderabad., by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned BADALA SUDHARSHAN S/O. BADALA BALRAJ and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Peace and Parcel of Open Plot No.1 & Plot No.2 admeasuring 200 Sq Yds.. (out of total admeasuring 500 Sq yds), in Sy.Nos. 1827 & 1828, L.P.No.81/2006, Situated at "NATURES TOWN SECTOR-III, Nandigam Village & G.P., Nandigama mandal, Rangareddy District, and bounded by:
NORTH :Plot No. 2
SOUTH :Rem Plot No. 1.
EAST :40'00" Wide Road
WEST : Plot No.28 & 27 Sector-1.

R.VENKATESHWAR RAO B.A L.L.B.,
Advocate, Panel Advocate of
SHRIRAM FINANCE LTD. 5-3-29, Near Ramlayam Temple, Kukatpally, Hyderabad -72.
Cell.:9391093566, 8519985749 Email Id: Venkateshwarraoadv@gmall.com

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE:: RANGA REDDY DIST. COURTS:: AT : L.B. NAGAR S.O.P.No. 12 OF 2023

Between:
K. Indrasena Reddy . . . Petitioner
AND
1. Bank Of Baroda, Shamshabad Branch, Shamshabad-501218.
2. State Bank Of India, Shamshabad Branch, Shamshabad-501218.
3. Post Office, Shamshabad Branch, Shamshabad-501218.
4. K.Anasuya, W/o Late K. Narayana Reddy, Age 70 Years, Occ: Housewife, R/o: H.No. 2-81/1, Moinmohalla, Shamshabad Village and Mandal, Ranga Reddy Dist.-501218 . . . Respondents

To
TO THE ABOVE CONCERNED

Take notice that the above mentioned Petitioner filed S.O.P. for issuance of succession certificate in his favour. If any one has got any objection or claims against grant of succession certificate by the Hon'ble Court, they may appear before the Hon'ble Court along with proof, on 10.7.2023 at 10.30 am and if no objections are received, the court will proceed to determine the matter on merits.

(BY ORDER OF THE COURT)

G. Vasantha Rayudu,
K. Punyavathi
Advocates
Flat NO. 16, Surya Complex,
Durganagar Colony,
Panjagutta, Hyderabad - 82.
No. 9849145084
Counsel for the Petitioner

బోర్ మోటార్ల స్టాటర్లు ఎత్తుకెళ్లిన దుండగులు

నవతెలంగాణ-దోమ



మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో వ్యవసాయ పొలాల్లో రైతులు రాత్రి అనక పగులు అనక శ్రామిస్తూ పంటలు సాగు చేస్తున్న సమయంలో బోర్ మోటార్ల వైర్లు, స్టాటర్ డబ్బాలను ధ్వంసం చేస్తు ఎత్తుకెళ్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పనులు ఎవ్వరూ చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ఎవ్వరైనా చూస్తే సమాచారం ఇవ్వాలని తెలిపారు.

గట్టేపల్లిలో దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ-ధారూర్



మండల పరిధిలోని గట్టేపల్లి గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ విజయలక్ష్మి హనుమంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్ పాల్గొన్నారు. దశాబ్ది ఉత్సావాలను విజయవంతం చేసిన అధికారులకు, ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

- దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూర్ ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల కేంద్రంలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ పాలకులు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ పాలన వైఫల్యాలు ఎండగడుతూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో దశాబ్ది దగా పేరుతో కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డోకూర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫ్లెక్సీని దహనం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఉచిత విద్య, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, డబుల్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, పోడు భూములకు పట్టాలు, రైతులకు రుణమాఫీ, ముస్లింలకు, గిరిజనులకు రిజర్వేషన్లు వంటి హామీలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందన్నారు.

లింగరావుపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త చిటికెల ఎల్లయ్య పెద్ద కుమారుడు చిటికెల సాయిలు గురువారం మృతిచెందాడు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 3 వేలు అందజేశారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాములు, డీసీసీ కార్యదర్శి రవీందర్ యాదవ్, అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్‌చార్జి అజీమ్, మైనార్టీ మండల అధ్యక్షులు ఆరిఫ్ ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు రమేష్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్, వార్డు మెంబర్ శివ, శ్రీను, జగన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చదువుకు బాసటగా ఉప్పల ట్రస్ట్

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల పరిధిలోని పడమటి తండా గ్రామపంచాయతీలోని తాళ్ల గుట్ట తండాకు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అనురాధ అనే అమ్మాయికి తల్లి లేకపోవడం తో కొంతకాలంగా 9వ తరగతి వరకు తన తాత దగ్గర ఉండి చదువుకుంది. తాతకు వయస్సు ఎక్కువగా కావడంతో ఆర్థికసమస్యలతో ఇబ్బందులు పడుతుండటంతో మాజీ సింగల్ విండో డైరెక్టర్ పాండు నాయక్ ద్వారా విషయం తెలుసుకున్న జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ తన ట్రస్టు ద్వారా చదివిస్తానని తెలిపారు. మరో అమ్మాయి చిట్టిని సైతం చదివిస్తానని తెలిపారు. కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, మాడ్గుల మండలం సింగల్ విండో డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ్, రుద్రాక్షల శ్రీను, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ బలోపేతానికి ప్రత్యేక కృషి

సీనియర్ న్యాయవాది సీహెచ్ బాలముకుందం ముదిరాజ్

నవతెలంగాణ-కుల్కచర్ల



టీడీపీ బలోపేతానికి కృషి చేస్తున్నట్టు సీనియర్ న్యాయవాది సీహెచ్ బాలముకుందం ముదిరాజ్ అన్నారు. గురువారం పరిగి నియోజకవర్గం సీనియర్ న్యాయవాది బాల ముకుందం ముదిరాజ్ హైదరాబాదులోని టీడీపీ భవన్‌లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. అంతకుముందు కాసాని జ్ఞానేశ్వర్ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పరిగి టీడీపీ నాయకులు మాణిక్యం, విజయభాస్కర్ గౌడ్, ముకుంద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 6వ వార్డు కౌన్సిలర్ కౌన్సిలర్ దివ్య శ్రీకాంత్ సింగ్ ఆధ్వర్యంలో గుర్రం గుట్ట కాలనీలో కేంద్ర ప్రభుత్వం గత 9 సంవత్సరాలుగా చేపడుతున్న అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి హాజరై మాట్లాడారు. ఇంటింటికీ మరుగుదొడ్డి, సీసీ రోడ్లు, తడి,పొడి చెత్త సేకరణ, హరిత హారం, డంపింగ్ యార్డు, రైతు వేదిక భవనాలు తదితర వాటికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని చెప్పారు. నెలకు 5 కిలోలు ఉచిత బియ్యం, రైతులకు ప్రతి ఎకరాకు రూ.2 వేల చొప్పున నాలుగు విడతల్లో రూ.8 వేలు కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందని ఆచారి వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ మోడీ స్టిక్కర్లు, పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తోట మల్లేష్, విష్ణు, పాలాది శీను, లింగం, బ్రహ్మం, శ్రీశైలం యాదవ్, ఆనంద్, బాలయ్య, అశోక్, శ్రీను, ప్రకాష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



అధికారులు, ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

- 10వేల మందికి నూతనంగా ఆసరా పింఛన్లు
- సొంత స్థలం ఉన్న ప్రతి ఒక్కరికీ ఇండ్లు మంజూరు
- 1100 మందికి రెండో విడత దళిత బంధు
- అర్హత కలిగిన బీసీలందరికీ లక్ష ఆర్థిక సాయం
- ప్రణాళిక బద్ధంగా గ్రామాభివృద్ధి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి





అధికారులు, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని అప్పుడే ప్రజల మన్ననలు పొందుతారని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పి.కృపేష్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాలను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నట్టు చెప్పారు. ఇప్పటికే రూ.10 కోట్లతో నిధులను అన్ని గ్రామాలకు సమానంగా పంపిణీ చేశామన్నారు. మరో రూ.కోటి32 లక్షల రానున్నాయని అన్నారు. అదే విధంగా రూ.10కోట్ల ఎస్‌డీఎఫ్ నిధుల గ్రామాలకు అందజేయడం జరిగిందన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నీళ్లు అందిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఇప్పటికే సీసీ రోడ్లు కూడా వేసుకోవడం జరిగిందని, మిగిలిన పనులను కూడా పూర్తి చేయాలని సూచించారు. రూ.కోటి 20లక్షల ఎమ్మెల్యే నిధులను 19 పనులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిధులను 15 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగితే, గ్రామాలు మరింత అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే సూచించారు. ఇప్పటికే నియోజకవర్గంలో నూతనంగా పదివేల మందికి ఆసరా పింఛన్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అక్కడక్కడ మిగిలిపోయిన వారికి సైతం మంజూరు చేయించేందుకు కృషి చేస్తామన్నారు. సొంత స్థలం ఉండి ఇంటి నిర్మించుకోవాలనుకునే పేదలకు గృహలక్ష్మి పథకం ద్వారా నియోజకవర్గంలోని మూడు వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా రెండో విడతలు 1100 మంది దళితులకు దళిత బంధు అందజేయనున్నామన్నారు. డిండీ ప్రాజెక్టు ద్వారా ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి సాగునీరు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సభ్యులు అంశాలపై చర్చించారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఎంపీటీసీలు, సర్పంచులు అధికారులను కోరారు. గ్రామాల్లో ఇంకా లూజు వైరింగ్ ఉందన్నారు. వాటిని వైరింగ్‌ను సరి చేయాలని సూచించారు. ఉప్పరిగూడ గేటు నుంచి ఉప్పరిగూడ, పోచారం వెళ్లే రహదారిని ఆర్అండ్‌బీగా మార్చాలని సర్పంచ్ బూడిద రాంరెడ్డి అధికారులకు సూచించారు. అయితే నాలుగున్నర కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే సూచన మేరకు తీర్మానం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎంపీపీ కృపేష్ తెలిపారు. ప్రతిపాదనలతోనే సరిపోదని, త్వరగా పనులు పూర్తయ్యే విధంగా చూడాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అందుకు స్పందించిన డీఈ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. గతంలో ఉన్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని రోడ్డు మరమ్మతుల కోసం రూ.కోటీ50లక్షలు మంజూరు చేయించాలన్నారు. మళ్లీ బ్రిడ్జి నిర్మాణం. ఆర్అండ్‌బీ రోడ్డు మార్పిడి కోసం ప్రతిపాదనలు పంపినట్లుచెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, దండు మైలారం సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

దశాబ్ది పేరుతో అధికార దుర్వినియోగం





- డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్
- ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆరోపిస్తూ కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం
- ఆమనగల్ కడ్తాల్ మండల కేంద్రాల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు

నవతెలంగాణ-ఆమనగల్

దశాబ్ది ఉత్సవాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్, ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్ అన్నారు. ఇచ్చిన హామీలను అమలుచేయకుండా ప్రభుత్వ నిధులను వెచ్చిస్తూ బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపట్టిందని ఆరోపిస్తూ గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు మండ్లి రాములు, సబావత్ బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో ఆమనగల్, కడ్తాల్ మండల కేంద్రాల్లో కాంగ్రెస్ నాయకులు నిరసన ర్యాలీలు నిర్వహించి ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్ హాజరై మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో అధికార పార్టీ రాష్ట్ర ప్రజలకు అబద్ధాలు చెప్పి నమ్మిస్తూ మోసగిస్తుందని దుయ్యబట్టారు. అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దళితులకు మూడు ఎకరాల భూమి, ఏకకాలంలో రూ.లక్ష రైతు రుణమాఫీ, మైనార్టీ, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్, అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కేజీ టు పీజీ వరకు నిర్బంధ విద్య, పోడు భూములకు పట్టాలు, ఇంటికో ఉద్యోగం తదితర హామీల్లో ఏఒక్కటి అమలు చేశారా అని వారు ప్రశ్నించారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టించడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజల సమస్యలన్ని పరిష్కరిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్, ఖలీల్, కార్యవర్గ సభ్యులు వస్పుల శ్రీశైలం, అలీమ్, రాఘవేందర్, సురేష్ నాయక్, వస్పుల శ్రీకాంత్, ఫరీద్, మహేష్, ఖాదర్, శేఖర్, శ్రీధర్, రామకృష్ణ, హరిలాల్, శేఖర్ రెడ్డి, కడ్తాల్ లో జరిగిన కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, ఎంపీటీసీ అద్దాల రాములు, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, జిల్లా నాయకులు జవాహర్ లాల్ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్, భానుకిరణ్, లక్ష్మయ్య, మల్లయ్య, శేఖర్, యాదయ్య శ్రీను, బాలరాజు, రాజేష్, ఇమ్రాన్ బాబా, శ్రీకాంత్, తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమరవీరులకు జోహార్లు





- ఉద్యమకారులకు, జర్నలిస్టులకు ఘన సన్మానం
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-తలకొండపల్లి

మండలం పరిధిలోని ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు తొలి దశ, మలిదశ అమరుల త్యాగాలు వెలకట్టలేనివి అని వారి కీర్తి నిలిచిపోతుందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ పోరాటంలో అసువులు బాసిన అమరవీరులకు గురువారం మండల పరిధిలోని వెల్జాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్, ఉద్యమకారులు అమరవీరుల చిత్రపటం వద్ద నివాళులర్పించి మౌనం పాటించారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారులను, జర్నలిస్టులను ఘనంగా సన్మానించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ స్వేచ్ఛా వాయువని, వారి కీర్తి చిరస్మరణీయమని కొనియాడారు. అమరవీరుల స్మారక నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకమైన స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయడం తెలంగాణ రాష్ట్రానికి తలమానికమని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటూ అండగా నిలబడుతుందని తెలిపారు. ఉద్యమకారులు సజ్జుపాషా, మల్లేష్, పాండు, రాజేందర్, దుడ్డు మల్లేష్, కాలే శేఖర్ ఉన్నారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మూజీబూర్ రహేమాన్, రహమాన్, గ్రామ కార్యదర్శి శరత్ కుమార్, వార్డు సభ్యుడు యదయ్య, శ్రీరామ్, పడకల్ సర్పంచ్ రమేష్, రిపోర్టర్స్ వెంకట్ రెడ్డి, శంకర్, విష్ణువర్ధన్,యాదగిరి, తిరుపతయ్య, చంద్రకుమార్, విజయ్, రాజు, బాలరాజ్, నరేందర్‌గౌడ్, అంజిరెడ్డి, దశరథం, బంధులాల్, రవి, వరంధాములు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



కురుమ సంఘం ఆధ్వర్యంలో తొలి బోనమెత్తిన గోల్కొండ

నవతెలంగాణ-గండిపేట్



కుర్మ సంఘ రంగారెడ్డి జిల్లా అసోసియేషన్ తరపున గురువారం గోల్కొండ కోట పైన తొలి బోనం కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో బోనాల కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాష్‌గౌడ్, మాజీ శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో గోల్కొండ ఎల్లమ్మకు బోనాలను సమర్పించారు. శివార్ గ్రామాలైన నార్సింగి, బండ్లగూడ, మణికొండ మున్సిపాలిటీల నుంచి కురుమ సంఘ సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కుటుంబ సమేతంగా గోల్కొండ కోట పైన అమ్మవారికి నైవేద్యం పసుపు కుంకుమ ఒడిబియ్యం పట్టు వస్త్రాలతో మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కురుమ సంఘం అసోసియేషన్ సభ్యులు, నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అమరవీరుల స్మారక దినోత్సవం

నవతెలంగాణ-పరిగి



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం పరిగి పట్టణ కేంద్రంలోని కొడంగల్ చౌరస్తాలో పరిగి పురపాలక సంఘం ఆధ్వర్యంలో అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, స్పెషల్ ఆఫీస్ తరుణ్ కుమార్, ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కొడంగల్ చౌరస్తాలో అమరవీరుల స్తుప చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. పరిగి పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన అమరవీల స్మరకర్ణ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొన్నారు. పురపాలక సంఘం కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ సమయంలో పోరాడిన కౌన్సిలర్స్‌ను చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ప్రదాతలకు శిరసు వంచి నమస్సుమాంజలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది తమ ప్రాణాలర్పించారని తెలిపారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, జడ్పీటీసీ హరిప్రియ ప్రవీణ్‌రెడ్డి, ఎంపీపీ అరవింద్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, పురపాలక కమిషనర్ శ్రీనివాసన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్స్ రవీంద్ర, నాగేశ్వర్, రవికుమార్, మీర్ తాహేర్ అలీ, కో-ఆప్షన్ సభ్యులు సానియా సుల్తానా అన్వర్ సెట్, ముకుంద శేఖర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, పరిగి పట్టణ అధ్యక్షులు మంగు సంతోష్, మహిళా అధ్యక్షులు లక్ష్మీ, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్ని మోసం చేసేందుకు దశాబ్ది ఉత్సవాలు

- దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణ ప్రభుత్వం దగా

నవతెలంగాణ-కోడంగల్

తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నదని కాంగ్రెస్ మండల అధ్యక్షులు నందరం ప్రశాంత్, టిపిసిసి ప్రతినిధి ఎండి యూసుఫ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు, పట్టణ అధ్యక్షులు నయుం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ టిపిసిసి ఆదేశాల మేరకు గురువారం కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్యం మీద ఉన్న ధ్యాస పేద ప్రజలను ఆదుకోవడంలో లేదని అసహనం వ్యక్తం చేశారు. కేజీ టు పీజీ ఉచిత విద్య అందించారని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారా, మైనార్టీలకు 15 శాతం రిజర్వేషన్ కల్పించారని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారని దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్నారా అని ప్రశ్నించారు. బీసీ బందు పేరుతో నానా ఇబ్బందులకు గురి చేస్తూ ఆదాయం రూపంలో సమకూర్చుకుంటున్నారన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరిట కేసీఆర్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఒక హామీని అయిన అమలు చేయలేదని విమర్శించారు. ఈ ఉత్సవాల పేరుతో తెలంగాణ ప్రభుత్వ తప్పిదాలను, అవినీతి, అక్రమాలను, కుటుంబ, నియంత పాలనను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎన్ని రోజులు ఈ సంబరాలు చేసిన తెలంగాణ ప్రజల కన్నీటి వేద ఆగేది కాదన్నారు. తొమ్మిదేళ్ల కాలంలో కేసీఆర్ అడుగడుగునా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము, కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి బాల్ రాజు, కౌన్సిలర్ శంకర్ నాయక్, సర్పంచ్ బాల్ రెడ్డి, సంజీవరెడ్డి, తార్య నాయక్, ఆసిఫ్ ఖాన్, అంజిరెడ్డి, రాము, అశ్వక్, రాజు నాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



అమరుల సంస్మరణ దినోత్సవంలో ఎరన్‌పల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-కొడంగల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్‌పల్లి శ్రీనివాస్ పాల్గొని అమరవీరుల స్థూపానికి పుష్పగుచ్ఛంతో నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు వెంకటన్న, ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు సంజయ్ గౌడ్, ఉద్యోగ ఉద్యమకారుడు అడ్వకేట్ జిలానీ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని కౌన్సిలర్ శ్వేతా పాండురంగారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-శంకర్‌పల్లి



కాంగ్రెస్, బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మండలంలోని కొండకల్ గ్రామానికి ముఖ్యమంత్రి కేసీఆర్ మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభించడానికి వస్తున్న నేపథ్యంలో గురువారం శంకరపల్లి పోలీసులు కాంగ్రెస్, బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిలో కాంగ్రెస్ నాయకులు ఉదయం మోహన్ రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, హుస్సేన్, తదితరులు ఉన్నారు.

ఘనంగా అమరుల సంస్మరణ దినోత్సవం



నవతెలంగాణ-శంకర్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం శంకర్‌పల్లిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు త్యాగాలు అర్పించిన అమర వీరులకు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మౌనం పాటించారు. వారిలో డీఆర్డీవో ప్రభాకర్, ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో వెంకయ్య, తహసీల్దార్ నహీముద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, నాయకులు గోపాల్ రెడ్డి, మండల పరిషత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ ఇండ్లు ఇవ్వాలి

- టీడీపీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి చింతక్రింది చక్రపాణి



నవతెలంగాణ-మంచాల

నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలనీ టీడీపీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి చింతక్రింది చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మంచాల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేండ్లు పూర్తైనా, నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడంలో సీఎం కేసీఆర్ విఫలమైయ్యారని అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గానికి 3వేలు ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందనీ, అందులో రేషన్ కార్డులు ఉన్న వారే అర్హులని మరోసారి చెప్పడం సరైంది కాదన్నారు. వారికి రేషన్ కార్డులు ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. ఒక కుటుంబంలో భార్యభర్తలు, ఇద్దరు పిల్లలు ఉన్న కుటుంబాలకు రేషన్ అందడం లేదన్నారు. ఇలాంటి నిరుపేద కుటుంబాలు రేషన్ అందక అల్లాడుతున్నారని ఆవేదనవ వ్యక్తం చేశారు. ముఖ్యంగా నియోజకవర్గానికి 3000 వేల ఇండ్లు అంటే సుమారు నియోజకవర్గంలో 4 మండలాలు, సుమారు 100 గ్రామాలు ఉంటాయనీ, నగర పంచాయతీలు, మున్సిపాలిటీలు ఉంటాయని ఇలా లెక్కలు వేస్తే ఒక్క గ్రామానికి 15 నుంచి 20 ఇండ్లు వచ్చే అవకాశం ఉందన్నారు. కానీ చిన్న గ్రామాల్లో ఇండ్లు లేని వారు సుమారు 50 మంది, పెద్ద గ్రామాల్లో 100 మంది ఉంటారని తెలిపారు. నియోజక వర్గానికి 3000 వేల ఇండ్లు ఇస్తే ఎవ్వరికీ సరిపోతాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రేషన్ కార్డులు ఉన్న, లేకున్నా ఇండ్ల స్థలాలు ఉన్న అర్హులందరికీ ఇండ్లు ఇవ్వాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అమరవీరుల స్వప్నం సహకారం చేస్తున్న కేసీఆర్

- బీఆర్ఎస్ రాష్ట్ర సెక్రెటరీ బండి రమేష్



నవతెలంగాణ-మియాపూర్

మర వీరుల స్వప్నం సహకారం చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర సెక్రెటరీ బండి రమేష్ అన్నారు. శేరి లింగంపల్లి నియోజకవర్గం మియాపూర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయం ఎదుట తెలంగాణ అమర వీరులను స్మరించుకుంటూ బండి రమేష్, ఉద్యమకారులు మౌనం పాటించి, అమరులైన ఉద్యమ కారులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఎందరో ప్రాణాల త్యాగ ఫలితంగా సాధించుకున్న తెలంగాణను ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణగా మార్చడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ శర్మ, జి సంగారెడ్డి నర్సింగరావు, శేఖర్ ఆధ్వర్యంలో ఉద్యమకారులను బండి రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ఆర్కే సాయి, తెప్ప బాలరాజు, ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, బాబు బియ్య ముక్తార్, జమీర్, శ్రీకాంత్, మహేష్, ఎల్లన్న, భాషా బాయ్, అంజద్ అమ్ము, గోవిందా చారి రాజేందర్, సాంబయ్య చారి, జి మధుకర్, ఎండి గౌస్, సంతోష్ రెడ్డి, షేక్ జమీన్, ఎండి షరీఫ్, ఉమేష్ నరసింహ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం



నవతెలంగాణ-తాండూరు రూరల్

తాండూరు మండలం అల్లాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన ధ్వజస్తంభం ఏర్పాటు చేయడం కోసం మూడు రోజులపాటు ఉత్సవాలను కొనసాగిస్తున్నారు. మొదటిరోజు గురువారం విగ్రహాల ఊరేగింపు, గోపూజ, గణపతి పూజతో పాటు విజయలక్ష్మి విజయ్ కుమార్, సునీత కిషోర్ గౌడ్, నందినివినోద్, భాగ్యమ్మ బీరప్ప, మంజుల రవి దంపతులు కలిసి హెూమంలో పాల్గొన్నారు. నేడు నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీ విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్యస్వామి, వీరభద్రుడు, నాగులు, అనంత పద్మనాభ స్వామి, నందీశ్వర, నవగ్రహ, ధ్వజస్తంభ, కలశ స్థాపన, విగ్రహాలకు, అభిషేక కార్యక్రమాలు నిర్వహిం చనున్నారు. శనివారం చివరి రోజు ప్రతిష్టాపన కార్యక్రమం ఉంటుంది. ఈ మూడు రోజులపాటు ఆలయానికి వచ్చే భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అమర్నాథ్ గౌడ్, నర్సిరెడ్డి, నర్సింలు గౌడ్, గోపాల్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రంజిత్, రాజు తదితరులున్నారు.

కొండకల్‌లో మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ





- ప్రారంభించిన సీఎం కేసీఆర్
- ఫ్యాక్టరీలో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-శంకర్‌పల్లి

రంగారెడ్డి జిల్లా కొండకల్ గ్రామ శివారులో మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రారంభించారు. మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వల్ల వేలా మందికి ఈ ఫ్యాక్టరీలో ఉపాధి లభిస్తుంది. హైదరాబాదులో ఫార్మా పౌల్ట్రీ ఇండస్ట్రీలు బాగా పెరిగాయి. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, సర్పంచ్ సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాపారావు, కురుమ వెంకటేష్, మహారాజ్పేట్ గోపులారం గ్రామాల సర్పంచులు దోసాడ నరసింహారెడ్డి, పొడువు శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కావలి గోపాల్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు పొద్దుటూరు గ్రామ సర్పంచ్ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజు నాయక్, మిర్జాగూడ గోపాల్ నాయక్ , సురేందర్ రెడ్డి, అంజయ్య , ఎంపీటీవో వెంకయ్య, కొండకల్ సర్పంచ్ లావణ్య కాశీనాథ్ గౌడ్, ఎంపీటీసీ సురేందర్ రెడ్డి, చెర్రీ కూడా సర్పంచ్ సత్యనారాయణ, ఉపసర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, తహసీల్దార్ నహీముద్దీన్, పార్టీల నాయకులు ఉన్నారు.



తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- కాంగ్రెస్ చేవెళ్ల సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి





నవతెలంగాణ-చేవెళ్ల

రాబోయే ఎన్నికలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ చేవెళ్ల సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని హైదరాబాద్ బీజాపూర్ అంతర్రాష్ట్ర రహదారిపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకులు సున్నపు వసంతం, భీమ్ భారత్, షాబాద్ దర్శన్ మాట్లాడుతూ....తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలని బోంధపెట్టి, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అమరవీరులను, ఉద్యమకారులను మరిచి ఉద్యమ ద్రోహులైన వారికి పెద్ద పీట వేసినందుకా ఈ దశాబ్ది ఉత్సవాలు అని దుయ్యబట్టారు. ఎన్నికలు రాబోతున్నందున ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి తీవ్ర వ్యతిరేకత ఏర్పడటంతో జిమ్మిక్కులు చేస్తున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితిల్లో సీఎం కేసీఆర్‌ను ప్రజలు నమ్మే లేరని అన్నారు. రుణమాఫీ, లక్ష ఉద్యోగాలు నిరుద్యోగ భృతి ఇస్తానని ప్రజలను మభ్యపెడుతూ మోసం చేశారనీ, కుటుంబ పాలనతో రాష్ట్రం అతలాకుతలం అవుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో కర్నాటక మాదిరిగానే తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజ ఆగిరెడ్డి, చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, డీసీసీఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, ముడిమ్యాల సొసైటీ చైర్మన్ ప్రతాపరెడ్డి, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పిసిసి కార్యదర్శి రామ్ రెడ్డి , పీసీసీ కార్యదర్శి ఉదయ మోహన్‌రెడ్డి, పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులు పెంటారెడ్డి, కాంగ్రెస్ చేవెళ్ల మండల ఉపాధ్యక్షులు మల్లేష్ యాదవ్, పాండు యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించండి

- సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాలరాజు



నవతెలంగాణ-కందుకూరు

వీవోఏల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాలరాజు అన్నారు. గురువారం కందుకూరు మండల కేంద్రంలో నిర్వహించిన వీవోఏల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 44 రోజుల పాటు వీవో ఏల సమస్యలు తీర్చాలని ఆందోళన చేసినా, సమ్మె చేపట్టినా ప్రభుత్వం స్పందించకపోవడం బాధకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీవోఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజని పద్మ, రాజని, రమ్య, మంజుల, సంగీత, పావని, సంతోష,

ఓటమి భయంతోనే దశాబ్ది ఉత్సవాలు

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జెరిపెటి జైపాల్

నవతెలంగాణ-చందానగర్

సీఎం కేసీఆర్ ఓటమి భయంతోనే దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జెరిపెటి జైపాల్ అన్నారు. చందానగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 'దశాబ్ది దగా' పేరుతో నిరసన చేపట్టి, సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం శేరిలింగంపల్లి మండల కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి, ఎంఆర్‌వోకు వినతిపత్రం అందజేశారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జెరిపెటి జైపాల్ మాట్లాడుతూ గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. దశాబ్ద ఉత్సవాల పేరుతో మరోసారి ప్రజల్ని మభ్య పెడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



జాడలేని నైరుతి పవనాలు

- వాన కోసం ఎదురుచూపులు..
- పొలాలు చదును చేసుకుని సిద్ధమైన అన్నదాతలు
- అడపాదడపా వర్షాలకు పంటలు వేసుకోవద్దు : వ్యవసాయ అధికారులు



నవతెలంగాణ-శంకర్‌పల్లి

జూన్ నెల కూడా ముగుస్తుండటంతో ఇప్పటి వరకు వాన పడలేదు. దీంతో నైరుతి కూడా ఆలస్యం చేస్తుంది. ఋతుపవనాలు కూడా ఎక్కడ కూడా కనిపించడం లేదు. ఇలాగైతే వర్షాలు పడేదెప్పుడు రైతున్నలు పనులు ముమ్మరం చేయలేకపోతున్నారు. ఇప్పటికే రెండు కార్తులు పోయినవి. ఇకా ఖరీఫ్ పంట సాగు ప్రారంభించేందుకు రైతులు వాన కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పట్లో నైరుతి పవనాలు వచ్చే అవకాశాలు కూడా ఎక్కడా కనిపించడం లేదు. ఎండలు మాత్రం భగభగ మండుతున్నాయి. జూన్ నాలుగో వారంలో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ చెప్పింది.నాలుగో వారమైన కూడా చినుకు పడటం లేదు. సకాలంలో వానలు పడకపోతే పంట ఉత్పత్తి కూడా సరిగారాదు. ఇలా వర్షాలు పడకపోతే రైతు బతికేది ఎట్లా పంటలు పండించేది ఎట్లా అని అన్నదాతలు మదనపడుతున్నారు. వర్షం కోసం ఆకాశం వైపు చూడాల్సిందే తప్ప, చేసేదేమీ లేదని అన్నదాతలు నిరాశ చెందుతున్నారు. ఇప్పటికే రైతులు పొలాలను దున్నుకుని చదును చేసుకుని విత్తనాలు నాటడం కోసం సిద్ధంగా ఉన్నారు. ఎప్పుడూ వర్షాలు పడితే పనులు ప్రారంభించేందుకు అన్నదాతలు సిద్ధం చేసుకున్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఖరీఫ్ సాగు చేసుకుని రైతులు వర్షంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో నాలుగు మండలాలు కలిసి సుమారు 40 నుంచి 50 వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేస్తారు. ఇందులో ప్రధానంగా పత్తి, కంది, మొక్కజొన్నవరి పంటలు ఉన్నాయి. వీటితోపాటు స్వల్పకాలిక పంటలైన పెసర, మినుములు కూడా సాగు చేస్తారు. ఈ పంటల సాగుకు వర్షాలే ప్రధానమైన ఆధారం. ఖరీఫ్ పంటల సాగు ఇప్పటికే రైతులు పంట పొలాలను సిద్ధం చేసుకున్నారు. మంచి వర్షం కురిసిన వెంటనే విత్తనాలు వేసుకునేందుకు ఏర్పాటు చేసుకున్నారు. పంట పొలాలను సిద్ధం చేయడంతో పాటు ఎరువులు విత్తనాలు సేకరించారు. అయితే ప్రస్తుత వాతావరణ పరిస్థితి రైతులకు ప్రతికూలంగా మారింది. నైరుతి పవనాలపై వాతావరణ శాఖ విభాగం వెల్లడించే తాజా అంచనాలు రైతులకు కొంత నిరాశ కలిగిస్తుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా రుతుపవనాల రాక ఆలస్యం అవుతున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. దీంతో ఖరీఫ్ పంటల సాగు ఆలస్యం అయ్యే అవకాశం కనిపిస్తుంది ప్రస్తుతం ఎండల తీవ్రత మరింత కాలం ఉంటుందని కూడా వాతావరణం శాఖ ప్రకటించింది. పగటి ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటున్నాయని పేర్కొంది. ప్రస్తుతం అడపాదడపా కురుస్తున్న అకాల వర్షాలకు ఖరీఫ్ పంటలు వేసుకోవద్దని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. రైతుల తొందరపడి పంటల సాగును ప్రారంభించవద్దని వ్యవసాయ అధికారులు స్పష్టం చేస్తున్నారు.



ఎంపీడీవోకు సమ్మె నోటీసు

- గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- జేఏసీ జిల్లా కార్యదర్శి గ్యార పాండు

నవతెలంగాణ-మంచాల

గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని ఎంపీడీవో శ్రీనివాస్‌కు సమ్మె నోటీసు అందించినట్టు జేఏసీ జిల్లా కార్యదర్శి గ్యార పాండు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కారానికి పలు మార్లు వినతిపత్రాలు అందించినా, ధర్నాలు చేసినా ప్రభుత్వం స్పందించక పోవడంతో సమ్మె నోటీసు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జే.జంగయ్య, యూనియన్ మండల కార్యదర్శి దూసరి భాస్కర్ సురేష్ ,చిమర్ల గాలయ్య,యాదయ్య తదితరులు ఉన్నారు.



జేబీఐటీలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

నవతెలంగాణ-మొయినాబాద్

ఎన్ఎస్ఎస్, జేబీఐటీ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్. తిరుపతిరావు, సంస్కృతి ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీసీ కృష్ణమాచారి హాజరై, యోగా, మెడిటేషన్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డీన్ కంప్యూటర్ సైన్స్ డాక్టర్ నీరజ ఉపాధ్యాయ, జేబీఐటీ కళాశాల ఉపన్యాసకులు, ఎంబీఏ హెచ్‌వోడీ డాక్టర్ పి. సుబ్రహ్మణ్యం, యోగా జేబీఐటీ ట్రైనర్ శోభా, కళాశాల పీడీ ఎన్.విగ్నేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నుంచి శ్రీ తుకారాం, గాయత్రి, అభినవ్ ప్రతినిధులు, జేబీఐటీ ఎన్ఎస్ఎస్ వ్యాలెంటర్లు ప్రవీణ్, తపస్వీ అక్షయ్, రవితేజ గసిరాం, వెంకట పవన్, దీపక్, సునీత, రితిక, నేహాల్, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.



అంబారానంటిన దశాబ్ది ఉత్సవాలు

- హేతుబార్ గ్రామ సర్పంచ్ నవనీత రాజు



నవతెలంగాణ-మొయినాబాద్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల,కళాశాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల జూన్ 2 నుంచి 22వ తేదీ వరకు దశాబ్ది ఉత్సవ సంబురాలు అంబరాన్నంటాయని హేతుబార్ పల్లి గ్రామ సర్పంచ్ నవనీత రాజు అన్నారు. గురువారం తెలంగాణ సంస్మరణ దినోత్సవంలో భాగంగా అమరవీరులకు నివాళులర్పించినట్టు తెలిపారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథులుగా హాజరైన పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయ బృందం జ్యోతి ప్రజ్వలనతో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, తెలంగాణ సంస్కృతి, తెలంగాణ భాషా, యాసకు సంబంధించిన అంశాలను నాటికలు, డాన్స్ రూపం లో వారి ప్రదర్శనలు చేసి, చూపురులను ఆకట్టుకున్నారు. తెలంగాణా ఉద్యమంపై, ఉద్యమ నాయకుల గురించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉపన్యాసం ఇచ్చారు. రంగోలి, వ్యాస రచన, ఫాన్సీ డ్రెస్, ఫ్యాషన్ షో ,ఉపన్యాసాలు, కథలు చెప్పడం, క్విజ్, డాన్స్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు సర్పంచ్ బహుమతులు అందజేశారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగఫలంతోనే ప్రత్యేక రాష్ట్ర తెలంగాణ ఏర్పాటు జరిగిందన్నారు. భవిష్యత్‌లో కూడా బంగారు తెలంగాణగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుండాల రాజు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారం

- చేవెళ్ల జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చేవెళ్ల

ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారం చేయనున్నట్టు చేవెళ్ల జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల రేషన్ తీసుకోవడానికి దూరం ఉండటంతో దగ్గరలో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరడంతో చేవెళ్ల జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతి కృష్ణా రెడ్డి స్పందించి రేషన్ బియ్యం కాలనీల వాసులకు అందుబాటులో ఉండేవిధంగా రేషన్ షాపును ఎమ్ఆర్ఓ ఆఫీస్ వెనకాల షట్టర్‌లో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జర్నలిస్ట్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, భగత్ సింగ్ నగర్ కాలనీ, టీచర్ కాలనీ, చంద్రారెడ్డి నగర్ కాలనీ, రంగారెడ్డి నగర్ కాలనీ, ఇంద్రారెడ్డి నగర్ కాలనీ, సీపీఐ కాలనీ, గణేష్ నగర్ కాలనీ, బాలాజీ నగర్ కాలనీ, తదితర కాలనీ వాసులు ఈ అవకాశని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని జూలపల్లి గ్రామానికి చెందిన బైరపాగా నాగార్జున గురువారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి బాధిత కుటుంబానికి రూ. 5 వేలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు విజయ్ రెడ్డి, శేఖర్, సంజీవ, సుధాకర్, యేసు, గోపాల్, రాజు, శ్రీను, సాయి, జగదీష్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-ధారూర్





మండల పరిధిలోని పులిచింత మడుగు తాండ గ్రామానికి చెందిన యువకుడు వర్త్య లాలు పిసిఎం తాండ, శేరిగడ్డ తాండ, జీడిగడ్డ తాండ విద్యార్థులకు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పుస్తకాలు, పలకాలు అందజేశారు. విద్యార్థులకు ఇటువంటి పనులు చేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సునీత శంకర్, కార్యదర్శి శివకుమార్, ప్రధానోపాధ్యాయులు కె. మాణిక్యం, ఉపాధ్యాయురాలు జ్యోతి, సంతోష, హరసింగ్, హన్మంత్, మాణిక్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం సభ కెళ్ళిన గండిపేట్ మండల నాయకులు

నవతెలంగాణ-గండిపేట్



రంగారెడ్డి -సంగారెడ్డి జిల్లాలో సీఎం కేసీఆర్ సభకు నాయకులు గురువారం తరలివెళ్లారు. బుధవారం గండిపేట్ మండల అధ్యక్షులు రామేశ్వరం నరసింహ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కొల్లూరు, పటాన్‌చెరువు రంగారెడ్డి జిల్లా కొండకల్ గ్రామంలో నిర్వహించిన సీఎం సభకు తరలి వెళ్లారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. గండిపేట్ మండల్ నుంచి దాదాపు 50 నుండి 100 మంది వరకు కార్యకర్తలు తరలి వెళ్లారు. కార్యక్రమంలో సింగిల్ విండ వైస్ చైర్మన్ కమలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు హరి శంకర్, మల్లేష్ యాదవ్, నార్సింగి, బండ్లగూడ మణికొండ నాయకులు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-తలకొండపల్లి





మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామపంచాయతీకి చెందిన చిటికెల సాయిలు ఆకస్మికంగా గురువారం మృతిచెందారు. ఈ విషయం గ్రామానికి చెందిన మండల్ కోఆప్షన్ సభ్యుడు ఎండి ఇమ్రాన్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ తెలుసుకుని, బాధిత కుటుంబానికి రూ. 3 వేలు తదితరులు ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా రాంపూర్ గ్రామానికి చెందిన దోరుబాయి శాంతమ్మ అనారోగ్యంతో 10 రోజుల క్రితం మృతిచెందింది. వారి కుటుంబానికి దాతలు 75 కేజీల బియ్యం, రూ. 2వేలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య, ఉప సర్పంచ్ మణికంఠ యాదయ్య, వార్డు సభ్యుడు శివలింగం, శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు యాదగిరి రెడ్డి, రాములు, రామచంద్రయ్య, చిన్న హరి మోహన్ రెడ్డి, కటికల యాదయ్య, శ్రీశైలం యాదవ్, నాయకులు బైండ్ల రామదాసు , కటికల పెంటయ్య, మీసాల అంజయ్య, కటికల కొమురయ్య, వట్టేల చెన్నయ్య, వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు, యువ నాయకులు దొరుబాయి విజయ్ కుమార్ ,శేఖర్ సంపంగి, బాలరాజు , కాకి రాజు సప్పిడి శివ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటాలి..పచ్చదనాన్ని పంచాలి

మేయర్ మహేందర్ గౌడ్

నవతెలంగాణ-గండిపేట్

హరితహారంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని మేయర్ మహేందర్ గౌడ్ అన్నారు. గురువారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్, క్యాంపు కార్యాలయంలో వారి పుట్టినరోజులు పురస్కరించుకొని మొక్కలు నాటారు. గ్రీన్ ఇండియా సృష్టికర్త ఎంపీ సంతోష్ కుమార్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు సురేష్ గౌడ్, కార్పొరేటర్లు తలారి చంద్రశేఖర్, పద్మావతి పాపయ్య యాదవ్, శ్రీనాథ్ రెడ్డి, నిఖిలసంగారెడ్డి, మాలతి నాగరాజు, అస్లాంబిన్, కోఆప్షన్ సభ్యులు మలాకిరత్నం, సయ్యద్ కాజా, రజాక్ బాయ్, అనిత వెంకటేష్, పుష్పమ్మ శ్రీనివాస్, సాగర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం

నవతెలంగాణ-ఆమనగల్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమనగల్, కడ్తాల్ మండల పరిషత్ కార్యాలయాల్లో ఉన్న అమర వీరుల స్తూపాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజా ప్రతినిధులతో కలిసి ఎంపీపీలు నేనావత్ అనిత విజయ్, కమ్లి మోత్యా నాయక్, జడ్పీటీసీలు నేనావత్ అనురాధ పత్య నాయక్, జర్పుల దశరథ్ నాయక్ తదితరులు మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వం, అమర వీరుల త్యాగం ఇవే తెలంగాణ సాధనలో కీలకమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, మున్సిపల్ చైర్మన్ నేనావత్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మెన్ భీమనపల్లి దుర్గయ్య, వైస్ ఎంపీపీలు జక్కు అనంత్ రెడ్డి, ఆనంద్, ఎంపీడీఓలు ఫారూఖ్ హుసేన్, రామకృష్ణ, సీడీపీఓ సక్కుబాయి, ఎంఈఓ సర్దార్ నాయక్, సర్పంచ్లు పబ్బతి శ్రీనివాస్, గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి, సులోచన సాయిలు, ఎంపీటీసీలు సరిత పంతు నాయక్, దోనాదుల కుమార్, లచ్చిరామ్ నాయక్, బొప్పిడి గోపాల్, మంజుల చంద్రమౌళి, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, అద్దాల రాములు, కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నిట్ట నారాయణ, జోగు వీరయ్య, నాయకులు పత్య నాయక్, తల్లోజు రామకృష్ణ, సయ్యద్ ఖలీల్, చుక్క నిరంజన్ గౌడ్, వడ్డే వెంకటేష్, రూపం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గురునానక్‌లో యుద్ధరంగం

- విద్యార్థులు, తల్లిదండ్రులపై లాఠీచార్జి
- యూనివర్సిటీ గుర్తింపు లేకున్న అడ్మిషన్లు
- 6వేల మంది విద్యార్థుల జీవితాలు రోడ్డుపాలు
- 8 నెలలుగా విద్యార్థులను మభ్యపెట్టిన యాజమాన్యం మరో కాలేజీ నుంచి పరిక్ష రాయిస్తామన్న యజమాని కోహ్లీ
- ససేమిరా అనుమతించబోమన్న అనురాగ్ కళాశాల యాజమాన్యం
- గురునానక్ కళాశాల యాజమాన్యంతో చర్చలకు వచ్చిన ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి వెంకట్
- చర్చలకు అనుమతించని పోలీసులు
- వెంకట్‌ను అరెస్టు చేసిన పోలీసులు
- అరెస్టును అడ్డుకున్న విద్యార్థులు, తల్లిదండ్రులు ఒక్కసారిగా పోలీసుల లాఠీచార్జి
- రెచ్చిపోయిన విద్యార్థులు
- కళాశాలలో విధ్వసం సృష్టించిన విద్యార్థులు

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రతినిధి





6000 మంది విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్న గురునానక్ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరికి ప్రశ్నించిన విద్యార్థులు, తల్లిదండ్రులపై పోలీసులు లాఠీచార్జి చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులను వదలకుండా లాఠీలకు పని చెప్పారు. దాంతో పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని నగరంలోని పలు ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. అందుకు సంబంధించిన వివరాలు ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో యూనివర్సిటీ అనుమతి లభించిందని కళాశాల యాజమాన్యం విద్యార్థుల నుంచి అడ్మిషన్లు తీసుకుంది. దాంతో యూనివర్సిటీకి సంబంధించిన పలు విభాగాల్లో సుమారు 6000 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొంది ఉన్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి యూనివర్సిటీగా గుర్తించాలనీ తీర్మానం చేస్తూ గవర్నర్‌కు నివేదించారు. గవర్నర్ ఆమోదముద్ర లభించకపోవడంతో గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ స్థాయి గుర్తింపు లభించలేదు. దాంతో సుమారు 6000 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో చేరినప్పటికీ నేటికీ ఎలాంటి పరీక్షలు నిర్వహించడం లేదు. దాంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో గత మూడు మాసాలుగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యంతో చర్చలు జరుపుతూ వచ్చారు. ప్రతినిత్యం కళాశాల ఎదుట నిరసనలు వ్యక్తం చేశారు. అయినా కళాశాల యాజమాన్యం వారిని పట్టించుకోకపోగా నిర్లక్ష్య పూరితమైన సమాధానం ఇస్తూ వచ్చింది. క్షేత్రస్థాయి ఉద్యోగులు మాత్రమే విద్యార్థులకు సమాధానం చెబుతూ వచ్చారు తప్ప కళాశాల యజమాని కోహ్లీ మాత్రం విద్యార్థులకు వారు తల్లిదండ్రులకు అందుబాటులోకి రాలేదు. దాంతో రోజురోజుకు విద్యార్థుల్లో భయాందోళనలు వ్యక్తం అయ్యాయి. ఈ నేపథ్యంలో పలు దఫాలుగా యాజమాన్యంతో చర్చలు జపినప్పటికీ తమ కళాశాలకు త్వరలోనే యూనివర్సిటీ గుర్తింపు లభిస్తుందని నమ్మబలికారు. ఇప్పటికీ 20 సార్లు తేదీలు మారుస్తూ వచ్చారు. చివరకు ఇటీవల కళాశాల యాజమాన్యంతో జరిపిన చర్చల్లో ఈనెల 21వ తేదీ లోపు యూనివర్సిటీ గుర్తింపు లభిస్తుందని విద్యార్థులు తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. కాగా విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ నెల 21 వరకు వెయిట్ చేసి 22వ తేదీన ఒక్కసారిగా వేల సంఖ్యలో కళాశాల వద్దకు చేరుకున్నారు. కళాశాల యజమాని కోహ్లీ తమతో నేరుగా చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కళాశాల ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ గుర్తింపు వస్తుందా? రాదా? రాకపోతే తమ పిల్లల పరిస్థితి ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు నిరసనకు దిగారు. ఉదయం 9 గంటల నుంచి కళాశాల ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో భారీ స్థాయిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. చివరకు మధ్యాహ్నం 12 గంటల సమయంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కళాశాల యాజమాని కోహ్లీ చర్చలకు ఆహ్వానించారు. మరో వారం రోజుల్లో యూనివర్సిటీ గుర్తింపు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఒకవేళ గుర్తింపు రాకపోతే ఘట్కేసర్ లోని అనురాగ్ ఇంజీరింగ్ కళాశాల నుంచి విద్యార్థులను పరీక్ష రాయిస్తామని హామీ ఇచ్చారు. అయిన తల్లిదండ్రులకు నమ్మకం కుదరలేదు. పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులతో కమిటీ ఏర్పాటు చేసి ఘట్కేసర్‌లోని అనురాగ్ కళాశాల యజమాన్యంతో చర్చించేందుకు అనుమతించాలని అందుకు కళాశాల యాజమాన్యం కూడా తమతో రావాలని ప్రతిపాదించారు. అందుకు అంగీకరించిన కోహ్లీ తన కళాశాల వాహనంలోని ఘట్కేసర్‌లోని అనురాగ్ కళాశాలకు విద్యార్థులు వారి తల్లిదండ్రులను పంపించారు. అనురాగ్ కళాశాల యాజమాన్యంతో చర్చలు జరిపారు. గురునానక్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను తమ కళాశాలలో చేర్చుకునే ప్రసక్తే లేదని, పరీక్షలు రాయించేందుకు అసలే ఒప్పుకునేది లేదని కరాకండిగా తేల్చి చెప్పారు. దాంతో ఒక్కసారిగా విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఆందోళన గురయ్యారు. నేరుగా ఇబ్రహీంపట్నంలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాల వద్దకు చేరుకున్నారు. అప్పటికే ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి బల్మూరి వెంకట్ కళాశాల వద్దకు చేరుకున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడారు. వారి సమస్యను తెలుసుకున్నారు. కాగా కళాశాల యజమాన్యంతో మాట్లాడేందుకు అనుమతించాలని బల్మూరి వెంకట్ కళాశాలలోకి వెళ్లే ప్రయత్నం చేశారు. దాంతో పోలీసులు వారిని కళాశాల గేటు వద్దనే అడ్డుకున్నారు. విద్యార్థులు సైతం తమ తరఫున కళాశాల యజమానితో మాట్లాడేంచేందుకు అనుమతించాలని పోలీసులకు సూచించిన వినిపించుకోలేదు. వెంకట్‌ను పోలీసులు అరెస్టు చేశారు. దాంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఒకసారిగా అడ్డుకున్నారు. దాంతో విద్యార్థులకు పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట చోటు చేసుకుంది. దాంతో విద్యార్థులు ఒక్కసారిగా రెచ్చిపోయారు. కళాశాలలో ఫర్నిచర్‌ను ద్వంసం చేశారు. దాంతో విద్యార్థులు, తల్లిదండ్రులపై పోలీసులు లాఠీలు ఝులిపించారు. మహిళలని కూడా చూడకుండా లాఠీలకు పని చెప్పారు దాంతో పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని అరెస్టు చేసి పలు పోలీస్ స్టేషన్లకు తరలించారు. మిగిలిన విద్యార్థులు తల్లిదండ్రులు కళాశాల గేటు లోపలే ఉండి విధ్వంసాన్ని కొనసాగించారు. గాయపడిన వారిని పలు ఆస్పత్రులకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. కళాశాల యాజమాన్యం చేసిన తప్పుకు సుమారు 6000 మంది విద్యార్థులు బలయ్యారు. ఇప్పటికే ఒక సెమిస్టర్ పూర్తి కావాల్సి ఉంది. రెండో సెమిస్టర్‌కు సిద్ధం కావాల్సిన సమయంలో నేటికీ కళాశాలకు యూనివర్సిటీగా అనుమతి రాకునా, వచ్చినట్టుగా చిత్రీకరించి తమను మోసం చేశారని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కళాశాల యజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ప్రతి విద్యార్థి రెండు సంవత్సరాలు వెనక్కి నెట్టబడ్డాడని ఆందోళనలు వెలిబుచ్చారు. కళాశాల యాజమాన్యం అనుమతి తెచ్చుకొని తమ జీవితాలను బాగు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు. గురునానక్ బ్రాండ్ అంబాసిడర్‌గా పేరు చెప్పుకొని విద్యార్థులను తీవ్రంగా మోసం చేస్తున్నారని తల్లిదండ్రులు, పలు విద్యాసంఘాల నాయకులు మండిపడుతున్నారు. విద్యార్థులు ఆందోళనకు మద్దెనిమిచ్చిన సిపిఐ నాయకులు ఓ యాదయ్యని సైతం అరెస్టు చేశారు. కాంగ్రెస్, సిపిఐ నాయకుల అరెస్టులను విద్యార్థి సంఘాల నాయకులు ఖండించారు.





విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యానికి..మూగజీవాలు మృత్యువాత

- సర్వం కోల్పోయిన కౌలు రైతు పాపమ్మ
- బాధిత రైతును ఆదుకోవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యానికి మూడు మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. దాంతో ఆ కౌలు రైతు సర్వం కోల్పోయి వీదిన పడ్డారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్ డిమాండ్ చేశారు. ఎలిమినేడు గ్రామానికి అనుబంధమైన మేటీలలోని ఓ పౌల్ట్రీఫాం యజమాని సింగల్ ఫేస్ బుడ్డి కనెక్షన్ తీసుకున్నారు. పౌల్ట్రీ ఫాం నడిచినన్ని రోజులు నడిపించుకున్నారు. తర్వాత కోళ్ల ఫారం మూతపడింది. 11కేవీ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి సింగల్ ఫేస్ బుడ్డికి ఉన్న కనెక్షన్‌ను విద్యుత్తు అధికారులు మధ్యలోనే కట్ చేసి వదిలేశారు. సింగల్ ఫేస్ బుడ్డి దిమ్మ నుండి కింద పడిపోయింది. ఇక 11కేవీ కరెంట్ స్తంభం విరిగి నేలకు వాలింది. ఆ స్తంభానికి విద్యుత్తు సరఫరా అవుతోంది. దాన్ని సరి చేయాలని మూడు నెలల నుండి అక్కడి రైతులు లైన్‌మెన్ క్రాంతిరెడ్డికి చెబుతున్నా పట్టించుకోలేదని వాపోయారు. దాంతో గురువారం అదే గ్రామానికి చెందిన కౌలు రైతు గుంటి పాపమ్మకు చెందిన కాడేడ్లు, పాడి ఆవు విద్యుత్తు షాకు తగిలి అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. లైన్మెన్ నిర్లక్ష్యం వల్ల ఆ రైతు కుటుంబం బజారున పడింది. విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, రైతు సంఘం మండల కార్యదర్శి ముసిలయ్య సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాద స్థలిని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. అక్కడి నుంచి విద్యుత్తు శాఖ జిల్లా ఉన్నతాధికారులకు ఫోన్లు చేసి విషయం చెప్పారు. సంఘటన స్థలానికి వెంటనే విద్యుత్తు శాఖ అధికారులు రావాలని డిమాండ్ చేశారు. బాధిత కౌలు రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన లైన్‌మెన్‌ను సస్పెండ్ చేయాలన్నారు. లేకుంటే విద్యుత్తు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు ఆనంద్, సీఐటీయూ నాయకులు బుగ్గరాములు, టీ నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి జంగయ్య, మండల నాయకులు కే మల్లేష్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు ఎం విజయలక్ష్మి ఉన్నారు.

అమరులలో త్యాగ ఫలితమే ప్రత్యేక తెలంగాణ

- కొత్తూరులో అమర వీరుల సంస్మరణ సభ
- పాల్గొన్న ఇన్‌చార్జి ఎంపీపీ శోభా లింగం నాయక్, జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ

నవతెలంగాణ-కొత్తూరు



అమరవీరుల త్యాగం కేసీఆర్ నాయకత్వం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని జడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ అన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా చివరి రోజు ముగింపు కార్యక్రమంలో భాగంగా అమరవీరుల సంస్మరణ సభను మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీపీ శోభా లింగం నాయక ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పిటిసి మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వం విద్యార్థుల పోరాటం అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రమని అన్నారు. అమర వీరుల త్యాగాల పునాదిరాళ్లపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. తినే తిండి వేడిగా ఉంటే చేతి కాలుతుందని భయపడుతుంటాం అట్లాంటిది పెట్రోల్ ఒంటిపై పోసుకొని తన శరీరానికి నిప్పంటించుకొని చూస్తుండగానే ఎంతోమంది అమరులు ఖాళీ బూడిదై పోయారని ఆవేదన వెలిబుచ్చారు. నాటి అమరవీరుల త్యాగాల ఫలాలు తెలంగాణలో ఇంటింటికి చేరాయని అన్నారు. అనంతరం దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేసిన సర్పంచులను, ఎంపీటీసీలను, అధికారులను, పంచాయతీ కార్యదర్శులను, జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ డైరెక్టర్ వెంకటరమణ, తహసీల్దార్ రాములు, ఎంపీడీవో శరత్ చంద్రబాబు, మామిడి వసుంధరమ్మ, అజయ్ నాయక్, రవి నాయక్, ఎంపీటీసీలు రవీందర్ రెడ్డి, డాకియా, ఎర్రవల్లి ప్రసన్న నాగరాజు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ధరణి సమస్యలు పరిష్కరించాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు సామెల్
- నేడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు సామెల్ డిమాండ్ చేశారు. ఈ నెల 23న ఇబ్రహీంపట్నం తాహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ ప్రజాసంఘాల వేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ధరణి వచ్చిన తర్వాత ఉన్న సమస్యలు పరిష్కారం కాకపోగా, కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగ నిత్యం రెవెన్యూ, కలెక్టరేట్ కార్యాలయంలో పైరవీలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వెలిబుచ్చారు. తమ భూమి ఉందో, పోయిందోనన్న భయంతో రైతాంగం ఉందన్నారు. ఎక్కడ చూసినా భూ సమస్యలే తెరమీదకు వస్తున్నాయని చెప్పారు. ఇటీవల తెలంగాణ ప్రజాసంఘాల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి సర్వే సందర్భంగా రైతాంగం తమ సమస్యలను ఏకరవు పెట్టారని చెప్పారు. తమ భూములు రికార్డుల్లోకి నమోదు కావడం లేదని ఫిర్యాదులే అధికంగా ఉన్నాయన్నారు. పట్టా భూములు ప్రభుత్వ భూములుగా, ప్రభుత్వ భూములు పట్టా భూములుగా మారడమే కాకుండా తమ భూములు రికార్డులోకి ఎక్కడం లేదని రైతాంగం మొరపెట్టుకున్నారని గుర్తు చేశారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు అధికారుల దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోవడంలేదన్నారు. అదేవిధంగా సొంత ఇంటి స్థలం ఉన్న వారు ఇంటి నిర్మాణం కోసం రూ. 3లక్షలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికి మార్గదర్శకాలు ఇవ్వకపోవడం ఏమిటంటే ప్రశ్నించారు. అర్హులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేలాది ఎకరాలు కార్పొరేటర్ సంస్థలకు అప్పగిస్తున్న ప్రభుత్వం పేదోడికి 60 గజాల ఇంటి స్థలం ఇవ్వకపోవడం అన్యాయమని విమర్శించారు. అందుకని ఈనెల 23న ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కార్యాలయం జరిగే ధర్నాకు రైతాంగం అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

చైర్ పర్సన్ రేఖ యాదగిరి

నవతెలంగాణ-గండిపేట్



నార్సింగి మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని చైర్‌పర్సన్ రేఖ యాదగిరి అన్నారు. బుధవారం నార్సింగి మున్సిపాలిటీలు కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలను కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో విజయవంతం చేసినందుకు అభినందించారు. నార్సింగ్ మున్సిపాలిటీ కౌన్సిలర్లను శాలువాలతో సన్మానం అవార్డులతో సత్కరిస్తూ వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధిలో అధికారులు ప్రజాప్రతినిధులు కృషి ఎంతో ఉందన్నారు. కేసీఆర్ చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు పాలకవర్గ సభ్యులు కృషి ఎంత ఉందన్నారు. మున్సిపాలిటీలో వివిధ శాఖలలో వారు సేవలను కొనియాడుతూ వారికి అవార్డులతో పాటు సన్మాన కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ సత్యబాబు, డి ఈ నరసింహారాజు వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు శివారెడ్డి, ఉషారాణి,అమరేందర్ రెడ్డి ,పత్తి ప్రవీణ్ కుమార్ ,పత్తి శ్రీకాంత్ రావు, పద్మ వీ రెడ్డి, నాగపూర్ణ శ్రీనివాస్, నరేష్, కోఆప్షన్ సభ్యులు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలి

- కుటుంబ పాలనను అంతం చేయాలి
- పార్లమెంటరీ వ్యవహారాల శాఖ, బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి

నవతెలంగాణ-పరిగి

కుటుంబ పాలనను అంతం చేసేందుకు కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ, బొగ్గుల గనుల శాఖ కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. గురువారం పరిగి పట్టణ కేంద్రంలోని స్వాగత్ రెస్టారెంట్ మహాజన్ సంపర్క్ అభియాన్ పరిగి నియోజకవర్గ వివిధ మూర్చల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొగ్గుల గనుల శాఖ కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి పాల్గొని మాట్లాడారు. కేంద్రం నిధులు ఇచ్చి పని చేయిస్తుంటే రాష్ట్రం మేం చేశామని గొప్పలు చెప్పుకుంటుందని విమర్శించారు. దేశంలో 80 శాతం మందికి బిజెపి ప్రభుత్వం ఐదు కిలోలు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందేమీ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు చాలామందికి తెలియదని, ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలని తెలిపారు. 9 సంవత్సరాల పాలనలో మోడీ భారత దేశ శక్తిని ప్రపంచ నలుమూలలకు చాటాడాని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లు ఖర్చుపెట్టి బిజెపిపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మూడవసారి సైతం మోడీని ప్రధానమంత్రి చేయడానికి కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. నియోజకవర్గంలో ఎవరు మంచిగా పని చేస్తే వారికి అసెంబ్లీ టికెట్లు కేటాయిస్తామని తెలిపారు. డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు, ఏప్రిల్‌లో లోక్‌సభ ఎన్నికలు ఉంటాయని, కార్యకర్తలు, నాయకులు అందరూ సిద్ధంగా ఉండాలని తెలిపారు. కుల్కచర్ల మండల ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇద్దరు, ముగ్గురు నాయకులు కాకుండా ఒక్కడే నాయకుని ఏర్పాటు చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ నాయకునికి కట్టుబడి పని చేస్తామని తెలిపారు. ఇద్దరు ముగ్గురు ఉండడంతో కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తలు బిజెపి కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని ఆరోపించాడు. కార్యక్రమంలో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతికిరణ్, జిల్లా అధ్యక్షుడు సదానంద రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రహ్లాద రావు, అసెంబ్లీ కన్వీనర్ నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడుమల్లేష్, కార్యదర్శులు హరికృష్ణ, పెంటయ్య, సీనియర్ నాయకులు గిరిమోని శ్రీనివాస్, రాము యాదవ్, బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.





రైలు ఢీకొని యువకుడు మృతి

నవతెలంగాణ-కొత్తూరు



కొత్తూరు రైల్వే బ్రిడ్జి సమీపంలో రైలు ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన గురువారం ఉదయం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఇముల్ నర్వా గ్రామానికి చెందిన కర్రోళ్ల శ్రీకాంత్ (24) వృత్తిరీత్యా పెయింటర్‌గా పనిచేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. బుధవారం సాయంత్రం ఇంటి నుంచి బయలు దేరిన అతడు ఇంటికి తిరిగి రాలేదు. గురువారం ఉదయం కొత్తూరు రైల్వే బ్రిడ్జి సమీపంలోని రైలు పట్టాలపై మృతదేహం కనిపించాడు. రైలు ప్రమాదంలో చనిపోయాడా లేక ఆత్మహత్య చేసుకున్నాడా అనేది సమాచారం తెలియాల్సి ఉంది.

అమరుల త్యాగాలు మరువలేనివి

నవతెలంగాణ-కోట్‌పల్లి



అమరుల త్యాగాలు మరువలేనివని ఎంఈవో చంద్రప్ప అన్నారు. అమరవీరుల దినోత్సవం సందర్భంగా కోట్ పల్లి మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలోని పాఠశాలలో మౌనం పాటించారు. కార్యక్రమంలో నాయకులు పెంట రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ దినోత్సవం

నవతెలంగాణ-కోడంగల్



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం చివరి రోజు తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కోడంగల్ మండలం చిన్న నందిగామ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ సవిత్రమ్మ సాయిలు అమరవీరుల స్థూపనికి పూలమాలవేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అమరులకు సంతాపం తెలుపుతూ ప్రత్యేక తీర్మానం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలను స్మరిద్దాం

- సర్పంచ్ కె.రాజిరెడ్డి

నవతెలంగాణ-దోమ

కేసిఆర్ కటోర దీక్ష అమరుల త్యాగాల వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని దోమ సర్పంచుల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి అన్నారు. గురువారం దోమ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తెలంగాణా దశాబ్ది ఉత్సవాల సందర్భంగా చివరి రోజున అమరుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి, అమరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజగోపాల చారి, కో ఆప్షన్ సభ్యులు ఖాజా పాషా, వార్డు సభ్యులు నిరోష, డప్పు రమేశ్, మైనూ, నరేందర్ రెడ్డి, మహిల సంఘం అద్యక్షులు జ్యోతి, ఐకేపి సిబ్బంది భాగ్యలక్ష్మి, మాధవి, శేఖర్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధి హామీ సిబ్బంది నర్సింలు, రాములు, అంగన్వాడీ సిబ్బంది, ఆశావర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.





అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం

- ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్

నవతెలంగాణ-కొడంగల్

ఎన్నో సంవత్సరాలు అలుపెరుగని పోరాటం, ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపులో భాగంగా గురువారం కొడంగల్ ఎంపీడీవో కార్యాలయంలో అమరవీరుల స్థూపం ఏర్పాటు చేసి ఆయన అమరులకు పుష్పగుచ్చాలతో నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనంతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొలి, మలి దశ ఉద్యమంలో ఎందరో తమ అసువులను బాసి తెలంగాణ సాధించారని, తెలంగాణ వస్తే ప్రజలు బతుకు దెరువు బాగుపడుతుందని ఆశించి ప్రాణాలకు తెగించి పోరాటం సాగించారని అన్నారు. 2014 నుంచి నేటి వరకు తెలంగాణ ఎలా అభివృద్ధి అయిందో తెలియజేసేందుకు ఈ 21 రోజుల తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకున్నామని, సంక్షేమం, అభివృద్ధి రెండు పోటీపడి రాష్ట్రంలో నడుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పాండు, ఏపీవో రాములు, ఎంపీఓ శ్రీనివాస్, సర్పంచ్ బాలమణి, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ దినోత్సవం

నవతెలంగాణ-కోడంగల్



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం చివరి రోజు తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం దౌల్తాబాద్ మండల కేంద్రంలో సర్పంచ్ శిరీష రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, సర్పంచ్ శిరీష రమేష్ అమరవీరుల స్థూపనికి పూలమాలవేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు, అమరులకు సంతాపం తెలుపుతూ ప్రత్యేక తీర్మానం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోపాల్, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో అక్షర అభ్యాసం

నవతెలంగాణ-దోమ



దోమ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం అక్షర అభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కె.రాజిరెడ్డి పాల్గొని విద్యార్థులకు అక్షరాలు రాయించారు. చిన్నారులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పౌష్ఠికాహారం సమయానుకూలంగా ఇవ్వాలని అంగన్వాడీ కార్యకర్తలు జి.నిర్మల,బీమమ్మలకు సూచించారు. చిన్నారులకు వార్డు సభ్యులు నిరోషా, కావాలి ఆంజనేయులు, డప్పు రమేష్ పలకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

- ఎస్ఐ ఆనంద్ కుమార్

నవతెలంగాణ-బంట్వారం

మండల కేంద్రంలోని గురువారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ ఆనంద్ కుమార్ హాజరై మాట్లాడారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు మండల స్థాయిలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు అవార్డులు సన్మానించడం వంటి కార్యక్రమాల వల్ల ప్రతి విద్యార్థికి ప్రేరణ నింపుతుందన్నారు. ఇలాంటి ప్రజా సేవ కార్యక్రమాలు చేస్తుండటం ఆనందంగా ఉందన్నారు. కష్టపడి చదివితే సాదించనిది అంటూ ఏమీ ఉండదన్నారు. రాబోయే రోజుల్లో ఉన్నత చదువులు చదివి ఇంకా బాగా కష్టపడి చదివితే మంచి ఉద్యోగం సంపాధించుకోవచ్చన్నారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. అనంతరం హెల్పింగ్ హాండ్స్ సంస్థ నిర్వాహకులు అమరేందర్, ప్రసాద్, సుధాకర్ తదితరులు మాట్లాడారు. విద్యపై చేసే ఖర్చు భావి తరాల భవిష్యత్తుకు పెట్టే పెట్టుబడిగా భావించాలన్నారు. 2022-23లో ఉత్తమ పలితాలు సాధించిన 8 మంది విద్యార్థులను హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్, పులమాలలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య శ్రీనివాస్, ఎంఈఓ చంద్రప్ప, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాములు యాదవ్, రైతు బంధు మండల అధ్యక్షులు ఖాజా పాషా, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అల్లాపురం శ్రీనివాస్, హెల్పింగ్ హాండ్స్ సంస్థ నిర్వాహకులు అమరేందర్, సుధాకర్, ప్రసాద్,మీరాసాబ్ జహీర్ పాషా, అహ్మద్,విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత పాఠశాల హెచ్ఎంలు, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.



నవోదయ గురుకులానికి శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-ధరూరు

ఇటీవల విడుదలైన నవోదయ గురుకుల ఫలితాలలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు రిజా రామ్ చరణ్ ఎంపికైనట్టు స్కూల్ కరస్పాండెంట్ మధు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కరస్పాండెంట్ మధు మాట్లాడుతూ స్కూల్ నుంచి ఎంపికైన విద్యార్థులకు శాలువాలతో సత్కరించి, సన్మానించారు. ఈ ఫలితాల కు ఎంతో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి ఉందని వారి ప్రోత్సాహంతో ఫలితాలు సాధించమని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎన్ రాజు ప్రిన్సిపాల్ అనిత పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఆవు మృత్యువాత



- గడ్డమల్లయ్యగూడలో ఘటన
- బాధిత రైతుకు రూ.80వేల ఆస్తి నష్టం
- ట్రాన్స్‌ఫార్మర్లకు కంచే ఏర్పాటు చేయకపోవడంతోనే ఈ ప్రమాదం
- నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-యాచారం

విద్యుద్ఘాతంతో ఆవు మృత్యువాత పడింది.ఈ ఘటన యాచారం మండల పరిధిలోని గడ్డంమల్లయ్యగూడలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఐక్క నీలయ్య అనే రైతుకు చెందిన పాడి ఆవు మేతమేసుకుంటూ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో వెళ్తుతూ కరెంటు తీగ తగిలి విద్యుత్ షాక్‌కు గురై, అక్కడికక్కడే మృత్యువాత పడింది. దాని విలువ సుమారు రూ.80 వేల ఆస్తి నష్టం జరిగింది. ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర కంచె అధికారులు ఏర్పాటు చేయకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అణువణువునా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో మూగజీవులు కరెంటు షాక్ గురై మృత్యువాత పడుతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. ఏదేమైనా నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

పట్టాభూమిని గ్రామ కంతం అంటూ అసత్య ఆరోపణలు

- సమగ్ర విచారణ చేసి న్యాయం చేయాలని తహసీల్దార్‌కు వినతి : గ్రామస్తులు ఏర్పుల బిక్కయ్య



నవతెలంగాణ-మాడ్గుల

మండలంలోని ఆర్కపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 95లో 3 ఎకరాల 23 గుంటల పట్టా భూమిని గ్రామ కంఠం అంటూ గ్రామానికి చెందిన కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తున్నారని పట్టాదారు ఏర్పుల బిక్కయ్య (స్వామి) గురువారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన దొడ్డ భిక్షపతి రెడ్డి భూమి, ధరణిలో పట్టా భూమి అని చూసిన తర్వాతే ఎనిమిది నెలల క్రితం హద్దులు చూపించుకున్నానని తెలిపారు. గ్రామానికి చెందిన కొంతమంది గ్రామ కంఠం భూమి అంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆ భూమిపై పూర్తి విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని డీటీని కోరినట్టు బిక్కయ్య వివరించారు.

ఘనంగా అమరుల సంస్మరణ దినోత్సవం



నవతెలంగాణ-తాండూరురూరల్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా గురువారం తాండూరు మండలం సంగంకలాన్ గ్రామంలో ప్రాథమిక కొన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ కలిసి అమరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం విద్యార్థులకు అమరులు చేసిన త్యాగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్

నవతెలంగాణ-తాండూరురూరల్



గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్ అన్నారు. గత మూడు నెలలుగా పంచాయతీ కార్మికులకు గ్రామ పంచాయతీలో జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని గురు వారం తాండూర్ మండల పరిషత్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించి, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వేతనాలు వెంటనే ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మికులపై సర్పంచ్ సెక్రెటరీల వేధింపులు అరి కట్టాలని జులై 6వ తేదీ నుంచి గ్రామపంచాయతీ కార్మి కులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపట్టినట్టు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, గ్రామ పంచాయతీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనియెడల ఇచ్చిన హామీలు అమలు చేసే వరకూ పోరాటు మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు అంజలప్ప, కాశప్ప లక్ష్మి పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగ ఫలితంతోనే తెలంగాణ

- ఎంపీపీ కొప్పు సుకన్య భాషా, జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య



నవతెలంగాణ-యాచారం

ఎంతోమంది అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని ఎంపీపీ కొప్పు సుకన్య భాషా, జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్యలు అన్నారు. గురువారం యాచారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వ హించారు. అనంతరం వారి చిత్రపటాలకు పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. హైదరాబాదులో అమరవీరుల త్యాగాలను గుర్తించేలా స్మారకాన్ని ప్రభు త్వం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ ఉత్సవాలను విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ కార్యాలయంలో తహసీల్దార్ సుచరిత, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీఓ ఉమారాణి, పంచాయితీ ఏఈ ఉస్మాన్, సూపరింటెండెంట్ శైలజ, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అమరుల సేవలు మరువలేం

- అమరుల త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్రం : ఎంపీపీ అనిత రవీందర్ గౌడ్

నవతెలంగాణ-తాండూరు రూరల్



అమరుల త్యాగ ఫలితతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని తాండూరు ఎంపీపీ అనిత రవీందర్ గౌడ్ అన్నారు. తెలంగాణ ఉత్సవాల్లో భాగంగా గురువారం తాండూర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అమరుల స్థూపానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం తొలి, మలిదశ ఉద్యమాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. అమరుల త్యాగాన్ని ఎప్పటికీ మరువలేమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చిన్న అప్పలనాయుడు, ఎంపీడీవో సుదర్శన్‌రెడ్డి, ఎంఈఓ వెంకటయ్యగౌడ్, వ్యవసాయ శాఖ ఏడీ రుద్రమూర్తి, ఫారెస్ట్ అధికారి శ్యాంసుందర్ రావు, ఎంపీవో రతన్ సింగ్, ఏపీవో నరోత్తం రెడ్డి, వైస్ ఎంపీపీ స్వరూప వెంకట్ రామ్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌గౌడ్, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శంషుద్దీన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



'మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం'

మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడు కుందామని తాండూర్ ఎంపీపీ అనిత రవీందర్ గౌడ్ అన్నారు.గురువారం అమర వీరుల స్థూపా నికి నివాళులర్పించిన అనంతరం తాండూర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటి, నీళ్లుపోశా రు. ఈ కార్య క్రమంలో తహసీల్దార్ చిన్న అప్పలనాయుడు, ఎంపీడీవో సుద ర్శన్ రెడ్డి, ఫారెస్ట్‌రేంజ్ అధికారి శ్యాంసుంద ర్‌రావు, ఏటీఎం ఆనంద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ. సాయి ప్రణీత్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.



అమరవీరుల ఆశయాలు అమలు చేయాలి

సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి

నవతెలంగాణ-కందుకూరు



ప్రతి ఒక్కరూ అమరవీరుల ఆశయాలను నెరవేర్చాలని సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం నేదునూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో అమర వీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం రెండు నిమిషాల పాటు అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. ఆసరా, వృద్ధాప్య, ఒంటరి మహిళలు, వికలాం గులకు, గీతా కార్మికులు, బొగ్గుగని కార్మికులకు పింఛన్లు అందజేస్తున్నట్టు తెలిపారు. గ్రామ గ్రామాన రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులు, 24 గంటల విద్యుత్ సరఫరా కొనసాగు తున్నాయని అన్నారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో నేదునూరు గ్రామంలో హలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగు తున్నాయన్నారు. రాబోయే కాలంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శామంతప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు ఎండి. అప్జల్ బేగ్, ప్రధా నోపాధ్యాయులు రాజశేఖర్, పంచాయితీ కార్యదర్శి రాఘవేందర్, అంగన్వాడి టీచర్లు వి.యశోద, కే సుమతి, ఏ భారతమ్మ, ఆశా కార్యకర్తలు కళ్యాణ్ కార్ జయసుధ, శోభ, ఆనేగౌని సురేఖ, కారో బార్లు వి.మధు, పి.మహేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.

అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ అభివృద్ధికి మూలం







- **ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి**

నవతెలంగాణ-కొడంగల్

అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ అభివృద్ధికి మూలమని ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలో భాగంగా గురువారం చివరి రోజు తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కోడంగల్‌లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, నారాయణపేట గ్రంథాలయ చైర్మన్ శాసం రామకృష్ణ, కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి, కోట్ల యాదగిరి, పిఎస్‌సిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి తదితరులతో కలిసి కోడంగల్ పోలీస్ స్టేషన్ వెనకాల అమరవీరుల స్థూపం ఏర్పాటుచేసి, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అమరులకు సంతాపం తెలుపుతూ ప్రత్యేక తీర్మానం చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు, జర్నలిస్టులకు ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా తొలి, మళ్లీ దశ ఉద్యమాలలో అమరులైన వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ నిరంతరం తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ సమావేశాలు నిర్వహించే వారన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ కేసీఆర్‌తో చర్చించి ఆంధ్రతో కలిసి ఉండటం వలన తెలంగాణ రాష్ట్రం నష్టపోతుందని ఘనంకలతో సహా వివరించారన్నారు. తెలంగాణ ఉద్యమం నిరాహారదీక్ష చేసి సబండ వర్గాల ప్రజలను కదిలించి తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీల పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో యువత, విద్యార్థులు తెలంగాణ రాకపోతే మా భవిష్యత్తు తరాలు అంధకారంలో ఉండాల్సి వస్తుందని మనోవేదనకు గురై పెద్ద ఎత్తున పోరాటం కొనసాగించి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అభివృద్ధిలో దూసుకపోతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు, ఉద్యోగులు నలిగిపోయారన్నారు. కేసీఆర్ ఒకడిగా బయలుదేరి రాష్ట్రమంతా పర్యటించి లక్షల మందిని ప్రభావితం చేశారన్నారు. చావు అంచుల దాకా వెళ్లి తెలంగాణ ప్రకటన ఇప్పించారన్నారు. అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ అభివృద్ధికి మూలమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నరేష్, మహేష్, మడిగే శ్రీనివాస్, జావిద్, సర్పంచ్ సయ్యద్ అంజాద్, రవీంద్ర చారి, తెలంగాణ ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.



దశాబ్ది ఉత్సవాలు బూటకం

కొత్తూరులో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొంగల్లా హరినాథ్ రెడ్డి

నవతెలంగాణ-కొత్తూరు

దశాబ్ది ఉత్సవాలు ఒక బూటకమని కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మండల అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్ రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల చివరి రోజున గురువారం కేసీఆర్ దిష్టిబొమ్మను కొత్తూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో లబ్ది పొందేందుకే దశాబ్ది ఉత్సవాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఆర్భాటం చేస్తుందని అన్నారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తికాకముందే దశాబ్ది ఉత్సవాలు అంటూ ప్రజాదానాన్ని వృధా చేస్తుందని విమర్శించారు. తొమ్మిదేళ్ల పాలన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని, దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సోషల్ మీడియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దయాకర్ రెడ్డి, తీగాపూర్ ఆంజనేయులు, శ్రీశైలం, పాశం కృష్ణ, బాబుజి నాయక్, విజయ్, శివ శంకర్ గౌడ్, బాలు, ప్రవీణ్, విష్ణు నాయక్, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులకు అభివృద్ధి కనబడటం లేదా

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల పరిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులు కాంగ్రెస్ నాయకులకు కనబడటం లేదా అని బీఆర్ఎస్ మండల నాయకుడు, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే దళితబంధు, షాదీముబారక్, కల్యాణలక్ష్మి వంటి పథకాలను అమలు చేశారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు తమ ఉనికిని చాటుకోవడానికి రోజుకో ఒక కార్యక్రమం చేపడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు హడావుడి చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అమరవీరులకు నివాళి

నవతెలంగాణ-శంషాబాద్



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించి అమరులకు ఘన నివాళులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నీరటి తన్విరాజు, వైస్ ఎంపిపి నీలం మోహన్ నాయక్, సర్పంచులు దేవిక జగన్, మల్ రెడ్డి మహేందర్ రెడ్డి, ఎంపిడివో వసంత లక్ష్మి, ఎంపివో ఉష కిరణ్, సూపరిడెంట్ ప్రతిభ, ఏపిఎం అహల్య, మరియు వివిధ గ్రామల సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రైతుబంధు దరఖాస్తులు స్వీకరణ

మండల వ్యవసాయ అధికారి గోపాల్

నవతెలంగాణ-కొత్తూరు

రైతుబంధు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు మండల వ్యవసాయ అధికారి గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం రైతుబంధు అందించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తుందని అన్నారు. పట్టా పాస్ పుస్తకం ఉండి రైతుబంధు రాని వారు ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు డీటెయిల్స్‌తో కూడిన వివరాలు మండల వ్యవసాయ విస్తరణ అధికారులకు అందించాలని కోరారు.

ప్రయివేటు పాఠశాలల్లో..ఆగని పుస్తకాల దందా



- **వరస దాడులు చేస్తున్న ఎస్ఎఫ్ఐ**
- **కిమ్మనని జిల్లా విద్యాధికారులు**
- **బ్రిల్లియంట్ పాఠశాలలో పుస్తకాల విక్రయాలు అడ్డుకున్నఎస్ఎఫ్ఐ**
- **పుస్తకాల గదికి తాళం వేసిన సీఆర్‌పీ**

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ప్రయివేటు పాఠశాలల్లో పుస్తకాల దందా అదుపు కావడం లేదు. విద్యార్థి సంఘాల వరస దాడులు చేస్తున్న జిల్లా విద్యాధికారులు కిమ్మనడం లేదు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా తమకుసంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. గత మూడు రోజులుగా ఇబ్రహీంపట్నం కేంద్రంలోని ప్రయివేటు పాఠశాలల్లో విక్రయిస్తున్న పుస్తకాల దందాపై ఎస్ఎఫ్ఐ వరుస దాడుల చేస్తుంది. అయినా అదుపు చేయడంలేదు. గురువారం ఇబ్రహీంపట్నం బ్రిల్లియంట్ పాఠశాలలో విక్రయిస్తున్న పుస్తకాలను అడ్డుకున్నారు. స్థానిక విద్యాధికారికి ఫిర్యాదు చేశారు. బ్రిలియంట్ స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్ మాట్లాడుతూ.. ప్రయివేటు కార్పొరేట్ పాఠశాలలో పుస్తకాల ఇష్టానుసారంగా పుస్తకాలతో దందా చేస్తున్నారన్నారు. ప్రయివేటు పాఠశాలలో పుస్తకాలు అమ్మడం చట్ట విరుద్ధమన్నారు. విద్యాయాలు వ్యాపార కేంద్రాలుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రైవేటు పాఠశాలల పుస్తకాల దందాను ఆపాలని డిమాండ్ చేశారు. స్పందించిన సీఆర్‌పీ బ్రిలియంట్ పాఠశాల పుస్తకాల విక్రయ గదిని సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు విప్లవ కుమార్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష, కార్యదర్శులు తరంగ్, శ్రీకాంత్, నాయకులు లక్ష్మణ్, వినోద్, విక్కీ, సిద్ధు, సంపత్, వంశీ, చందు తదరులు పాల్గొన్నారు.



నీట్‌లో గురుకుల విద్యార్థినిల విజయం

కలలను సాకారం చేసుకోవాలి

విద్యార్థినీలకు అభినందనలు

రాష్ట్ర కార్యదర్శి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-గండిపేట్

నీట్‌లో విజయం సాధించిన విద్యార్థులు కలలను సాకారం చేసుకోవాలని గురుకులాల విద్యాలయ సంస్థ రాష్ట్ర కార్యదర్శి రోనాల్డ్ రోస్ అన్నారు. గురువారం రంగారెడ్డి వికారాబాద్ జిల్లాలకు చెందిన గురుకుల కళాశాల విద్యార్థినిలు నీట్‌లో విజయం సాధించిన విద్యార్థినులకు సన్మానం సత్కారంతో పాటు అభినందించారు. నీట్ ఐఐటి ఫలితాల్లో విజయం సాధించినందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున వైద్యరంగంలో రాణించిన బాలికలను అభినందించారు. లాంగ్ టర్మ్, రెగ్యూలర్ ఐఎస్ అసోసియేషన్ ఆల్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యంగా పాల్గొని బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఉత్తమ పలితాలు సాధించిన వారిని అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులు మంచి విజయాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో రంగారెడ్డి ప్రాంతీయ సమన్వయ అధికారులు డాక్టర్ శారద వెంకటేష్, నాగ కళ్యాణి, ప్రిన్సిపాల్ శారద, ఓఎస్డీ రంగారెడ్డి, సమన్వయకర్త వెంకట రామనరసయ్య, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి

- కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ-రాజేంద్రనగర్

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కేంద్రం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన వినియోగిం చుకోవాలని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. గురువారం డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్‌లో ఘర్ ఘర్ మోడీ కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ ప్రతి ఇంటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ కేంద్రం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు కిందిస్థాయిలో ప్రతి ఒక్కరికీ చేరే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. డివిజన్‌లో ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపా రు. ఎలాంటి సమస్య లు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. డివిజన్ అధ్యక్షుడు జనార్ధన్, వెంకటరమణ గుప్తా, పాండు, ధన లక్ష్మి, రమేష్, చింటూరెడ్డి, మధు, తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నవాబుపేట్

మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ఈ నెల 28వ తేదీన ఆవిష్కరించే భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ, ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా కో-కన్వీనర్ గుట్టకింది రవికుమార్ మాదిగ, సీనియర్ నాయకులు చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ, వెంకటయ్య, చంద్రయ్య మాదిగ, నర్సింలు మాదిగ, సుధాకర్, రాంచెందర్, నగేష్, సంతోష్, నర్సింలు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ దినోత్సవం



నవతెలంగాణ-కొత్తూరు

దశాబ్ది ఉత్సవాల చివరి రోజు ముగింపు సందర్భంగా అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని మండలంలోని ఏనుగు మడుగు తండాలో సర్పంచ్ అరుణ రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గీత, వార్డు సభ్యులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతను పాటించాలి

- కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్ రావు



నవతెలంగాణ-గండిపేట్

అభివృద్ధి పనుల్లో అధికారులు, కాంట్రాక్టర్ నాణ్యతను పాటించాలని కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావు అన్నా రు. బుధవారం నార్సింగ్ మున్సిపా లిటీ లోని ఆరవ వార్డులో సీసీరోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం అందు బాటులో ఉంటున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుడ్డు శ్రీనివాస్, బస్తీ వాసులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగం మరువలేనిది

- అమరుల ప్రతిబింబం నిర్మించుకోవడం గర్వకారణం
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

అమరుల త్యాగం మరువలేనిదని, అమ రుల ప్రతిబింబం నిర్మించుకోవడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నా రు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది దినోత్సవా లులో భాగంగా వికారాబాద్ పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ఆవరణలో గురువారం అమరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అమరవీరుల సంస్మరణ సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు.. అన్ని గ్రామ పంచాయతీలలో అమరవీరులకు నివాళులు అర్పిస్తూ తీర్మానాలు చేశామని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి అమరవీరుల ప్రాణ త్యాగం మరువ లేనిదన్నారు. వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. వికారాబాద్ పట్టణంలో అమరవీరుల స్థూపం నిర్మించుకోవడం గర్వకా రణమని ఆయన అన్నారు.

ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది దినోత్సవాలు 21 రోజుల పాటు ఘనంగా నిర్వహిం చినందుకు జిల్లా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు కలెక్టర్ అభినందనలు తెలియజే శారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం ప్రారంభం నుండి అమరవీరుల సంస్మాన దినోత్సవం వరకు ప్రతీ ఒక్క కార్యక్రమాన్ని గ్రామ, పట్ట ణ స్థాయిలో ఊహించిన దానికంటే ఎక్కువ విజయవంతంగా ఘనంగా నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఇక్కడి ప్రజల ప్రోత్సాహం గొప్పదని భవిష్యత్తులో ఇలాంటి సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపా రు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రయివేటు పాఠశాలల్లో పుస్తకాల అమ్మకాన్ని అరికట్టాలి

- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే.వై.ప్రణయ్
- శ్రీ చైతన్య పాఠశాల వద్ద ఆందోళన
- పాఠ్యపుస్తకాలను సీజ్ చేసిన ఎంఈఓ



నవతెలంగాణ-శంషాబాద్

ప్రయివేటు పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు ఇతర వస్తువులను అమ్మడాన్ని, అనుమతులు లేని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్ డిమాండ్ చేశారు. పాఠశాలలో అక్రమ వ్యాపారాన్ని నిరసిస్తూ గురువారం శంషాబాద్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పుస్తక విక్రయాన్ని అడ్డుకున్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు పాఠశాల లోపల అమ్ముతున్న పుస్తకాలను బయటికి తీసుకొచ్చి ఆందోళన చేపట్టారు. ఈ విషయాన్ని ఎంఈఓకి ఫోన్ చేసి విద్యార్థి సంఘం నాయకులు చెప్పడంతో ఆయన ఎంఈఓ పాఠశాల వద్దకు వచ్చి పుస్తకాలను సీజ్ చేశా రు. ఈ సందర్భంగా ప్రణయ్ మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలల్లో పుస్తకాలు అమ్మడం జీఓ నంబర్-1 ప్రకారం చట్ట విరుద్ధమని అన్నారు. విద్యను వ్యాపారమయం చేస్తూ ప్రయివేట్ పాఠశాలలు దందాలు కొనసాగిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రయివేట్ పాఠశాలల పుస్తకాల దందాను ఆపాలని, అధిక ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. శ్రీ చైతన్య పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న అదనపు తరగతులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అర్జున్, ప్రసాద్ చారి, కౌశిక్, జయశ్రీ, తరుణ్, వేణు, ప్రకాష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



ప్రజలను మోసం చేయడానికి దశాబ్ది ఉత్సవాలు

- డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి



నవతెలంగాణ-పరిగి

ప్రజలను మోసం చేయడానికి దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం పరిగి పట్టణ కేంద్రంలోని బస్ స్టాండ్ ఎదుట ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బీజాపూర్-హైదరా బాద్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం కేసీఆర్ దిష్టిబొ మ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజలను మభ్యపెడు తున్నారని, ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొం దడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, భీమ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, బ్లాక్ అధ్యక్షులు భరత్ కుమార్, మండల అధ్యక్షులు పరశురాంరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, సురేందర్ ముదిరాజ్, నారాయణ, నర్సింహరావు, ఆంజనేయులు, న్యాయవాదులు ఆనంద్‌గౌడ్, నర్సింలు, మాధవ్ రెడ్డి, మజీద్ భాయ్, పాల్గున, పట్టణ నాయకులు చిన్న నర్సింలు, నసేముద్దిన్, జగన్ సెట్ అక్బర్ సర్వర్ మహిపాల్, ఖదీర్, టొర్యా నాయక్, భాస్కర్, మజీద్, యువజన కాంగ్రెస్ నాయకులు జగన్, రామకృష్ణారెడ్డి, సాయిరెడ్డి, నాగవర్ధన్, శ్రీకాంత్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, మహేష్, గణేష్, శ్రీను, సుభాష్, రవి, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ అమరులకు ఘన నివాళి



నవతెలంగాణ-షాద్‌నగర్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక తెలంగాణ సాధనకై అమరులైన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. కొందుర్గు మండల పరిధిలోని చేరుకుపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వివిధ రూపాలలో అమరులకు నివాళులు అర్పించారు. పాఠశాలలో తెలంగాణ అమరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళ్లు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివారెడ్డి, గ్రామ కార్యదర్శి మల్లయ్య, వార్డు సభ్యులు లక్ష్మి, నరసింహ, అంగన్‌వాడీ టీచర్ భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పశువులను అక్రమంగా తరలించొద్దు

- ఎస్సై రవిగౌడ్



నవతెలంగాణ-కొడంగల్

బక్రీద్ సందర్భంగా పశువులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రవిగౌడ్ అన్నారు, కోడంగల్ మండలంలోని రావులపల్లి దగ్గర చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులను ఎట్టి పరిస్థితుల్లోనూ తరలించవద్దన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా పశువులను తరలిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

మణికొండలో ముగిసిన శతాబ్ది ఉత్సవాలు

- అమరవీరుల సంస్మరణ సభ



నవతెలంగాణ-గండిపేట్

మణికొండ మున్సిపాలిటీలో దశాబ్ది ఉత్సవాలను ముగిశాయి. నార్సింగ్ మున్సిపాలిటీ కమిషనర్ పాల్గొన కుమార్ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరవీరుల త్యాగ ఫలితంతో రాష్ట్రం సహకారమైందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కమిషనర్, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, టౌన్ ప్లానింగ్, డీఈలు, ఏఈలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో దారుణం

- ఓ క్షతగాత్రురాలికి చికిత్స చేస్తూ వీడియో తీసిన సిబ్బంది
- ఇద్దరు స్వీపర్లు,104 వాహనం నడిపే డ్రైవర్ చికిత్స చేసిన వైనం
- కలకలం రేపుతున్న వీడియో
- డాక్టర్ల నిర్లక్ష్యం వలనే హెమ్లిభాయ్ చనిపోయింది
- 16 తులాల వెండి ఆభరణాలు దొంగిలించారు
- రూ.వెయ్యి ఇస్తేనే మృతదేహం ఇచ్చారు
- మృతురాలి బంధువుల ఆరోపణ
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



నవతెలంగాణ-పరిగి

పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో రోడ్డు ప్రమాదం భారిన పడ్డ ఓ క్షతగాత్రురాలికి చికిత్స చేస్తున్న వీడియో వివాదానికి దారి తీసింది. ఆస్పత్రిలో పని చేసే ఇద్దరు స్వీపర్లు,104 వాహనం నడిపే డ్రైవర్ కలిసి మహిళకు చికిత్స చేస్తున్న వీడియో కలకలం రేపుతోంది. ఈ నెల 16న పరిగి మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ టు బీజాపూర్ హైవేపై కారు ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దాదాపు తొమ్మిది మంది తీవ్ర గాయాలపాలయ్యారు. వీరందరిని చికిత్స కోసం పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో ఒకరైన పీర్లగుట్ట తాండాకు చెందిన హేమ్లీభాయ్ కూడా ఉన్నది. ఆస్పత్రిలో సరైన వైద్యులు లేక వైద్యం అందక హెమ్లీ భాయ్‌ని హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందింది.



అయితే హేమ్లీ భాయ్ చనిపోక ముందు పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందిస్తున్న వీడియో వివాస్పదమైంది.

ఆస్పత్రిలో పని చేసే ఇద్దరు స్వీపర్లు, 104 వాహనం నడిపే డ్రైవర్ ముగ్గురు కలిసి డాక్టర్ల పర్యవేక్షణ లేకుండానే హేమ్లిభాయ్‌కి ప్రథమ చికిత్స అందించారు. హేమ్లిభాయ్‌ని బెడ్‌పై బోర్లా పడుకోబెట్టి ఓ స్వీపర్ ఆమె తలను గట్టిగా అదిమి పట్టగా.. మరో స్వీపర్ ఆమె నడుమును గట్టిగా పట్టుకోగా అంబులెన్స్ డ్రైవర్ హేమ్లిభాయ్ కాలికి చికిత్స చేస్తున్నాడు. తల వదలమని హేమ్లిభాయ్ గింజుకుంటున్న వదలకుండా చేతిపై కొట్టి మళ్లీ అదిమిపడుతుంటే, ఇంకో స్వీపర్ పకపకా నవ్వుతూ ఎంజాయ్ చేయడం వీడియోలో రికార్డు అయింది. తన తల్లి ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం వలనే మృతి చెందిదని గురువారం హేమ్లిభాయ్ కూతురుతో పాటు,ఆమె కుటుంబ సభ్యులు ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. ఆస్పత్రిలో స్వీపర్లు, డ్రైవర్లు చికిత్స చేయడం ఏంటనీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆరోజు విధుల్లో నలుగురు డాక్టర్లు ఉన్నారని చెప్తున్నారు కానీ ఒక్కరు మాత్రమే విధులు నిర్వహించారని బాధితుల ఆరోపించారు. ఆ రోజు విధులకు ఎవరెవరు హాజరయ్యారు దానికి సంబంధించిన రిజిస్టర్ చూపించాలని ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులు ఎంత అడిగినా హాస్పిటల్స్ సిబ్బంది వివరాలు చెప్పకుండా బాధితులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం సీఐ వెంకటరామయ్య హాస్పిటల్‌కి చేరుకొని బాధితులను సముదాయించే ప్రయత్నం చేశారు. రిజిస్టర్ చూపించాలని బాధితులు మొండికేయడంతో సీఐ రిజిస్టర్ తీసుకొస్తామని చెప్పడంతో వెళ్లి 20 నిమిషాల తర్వాత రిజిస్టర్ తీసుకొని వచ్చారు. దీంతో బాధితుల్లో అనుమానాలు మొదలయ్యాయి. రిజిస్టర్‌లో కావాలని దిద్దుకొని వచ్చారని బాధితులు ఆరోపించారు. చికిత్స చేస్తున్న సమయంలో 16 తులాల వెండి ఆభరణాలు, 11 బంగారు గుండ్లు దొంగిలించారని ఆరోపించారు.

పోస్టుమార్టం పూర్తయ్యాక వెయ్యి రూపాయలు ఇస్తేగాని హేమ్లిభాయ్ మతదేహాన్ని ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ ఆస్పత్రిలో ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దంటే ఆస్పత్రి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. అనంతరం పరిగి పోలీస్ స్టేషన్‌లో ఆస్పత్రి సిబ్బందిపై ఫిర్యాదు చేశారు.

హాస్పిటల్స్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి



మా అమ్మ హెమ్లీ బాయ్‌ని రోడ్డు ప్రమాదం జరిగిన తర్వాత ఆస్పత్రికి తీసుకువచ్చారు. అంబులెన్స్ డ్రైవర్లతో ట్రీట్మెంట్ చేయించారు. నలుగురు డాక్టర్లు ఉన్నారని చెప్తున్నారు కానీ ఏ ఒక్క డాక్టర్ ట్రీట్మెంట్ చేయలేదు. నర్సులు ఏం చేస్తున్నారు. కనీసం ఆక్సిజన్ కూడా పెట్టలేదు. ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యంతోనే మా అమ్మ చనిపోయింది. 16 తులాల వెండి కడియాలు, 11 బంగారు గుడ్లు పోయాయి. మా అమ్మకు జరిగినట్టు వేరొకరికి జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

- కవిత, హేమ్లి బాయ్ కూతురు

పైసలు ఇస్తేనే డెడ్ బాడీ ఇచ్చారు



మా పెద్దమ్మ హెమ్లి బాయ్‌ని పోస్టుమార్టం చేశారు. రూ. ఇస్తే తీసుకోవడం లేదు. వెయ్యి రూపాయలు ఇచ్చిన తర్వాత బాడీని ప్యాక్ చేసి ఇచ్చారు. ముగ్గురితో కలిసి మూడు వేల రూపాయలు తీసుకున్నారు. అధికారులు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి.

- నితిన్, హేమ్లిబాయ్ బంధువు.

విద్యకు పేదరికం అడ్డు కావొద్దు

- జడ్పీటీసీ సభ్యులు ఉప్పల వెంకటేష్



నవతెలంగాణ-ఆమనగల్

విద్యకు పేదరికం అడ్డు కావొద్దనే లక్ష్యంతో విద్యార్థులకు తన ట్రస్ట్ ద్వారా చేయూత అందిస్తున్నట్టు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, తలకొండపల్లి మండల జడ్పీటీసీ సభ్యులు ఉప్పల వెంకటేష్ అన్నారు. కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామానికి చెందిన గణేష్ అనే విద్యార్థి తల్లి ఇటీవల మృతిచెందింది. గణేష్ తండ్రి తన కుమారుని చదువు కొనసాగింపు కోసం జడ్పీటీసీని ఆశ్రయించాడు. గణేష్‌ను ఆమనగల్ పట్టణంలోని ప్రజ్ఞ ఉన్నత పాఠశాలలో చేర్పించారు. అదేవిధంగా తండ్రిని కోల్పోయిన ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లికి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సందీశ్వర్‌కు కృష్ణవేణి కళాశాలలో అడ్మిషన్ ఇప్పించారు. మండల సర్పంచ్ సంఘం అధ్యక్షులు జర్పుల గోపాల్ నాయక్, నాయకులు రుద్రాక్షల శ్రీను, కౌన్సిలర్ కష్ణ నాయక్, కిషోర్ నాయక్, రవి, గోపాల్, సీతారాం, మోత్య వెంకటేష్ మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

7 నెలల గర్భవతి మిస్సింగ్



నవతెలంగాణ-శంకర్‌పల్లి

గర్భవతి అదృశ్యమైన ఘటన గురువారం ఎల్వర్తి గ్రామంలో గురువారం జరిగింది. శంకర్పల్లి ఎస్ఐ సంతోష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకా రం మండల పరిధిలోని ఎల్వర్తి గ్రామానికి చెందిన బిజిలి నవీన్‌కుమార్‌కు ఏరుకల నందినికి పది నెలల కిందట వివాహం జరిగింది. వీరు ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ఆమె ఏడు నెలల గర్భవతి. ఈనెల 22వ తేదీన తేదీన ఉదయం సుమారు 7 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లిం ది. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధుల ఇండ్లలో వెతికినా ఆచూకీ ల భించలేదు. దీంతో ఆమె భర్త నవీన్‌కుమార్ శంకర్పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి వ్యక్తి మృతి

నవతెలంగాణ-యాచారం

కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. సీఐ లింగయ్య తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం నేరెళ్లపల్లి గ్రామానికి చెందిన ఉడుత శివ (25) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మూడు రోజుల క్రితం విపరీతమైన కడుపునొప్పి రావడంతో మాల్ కేంద్రంలోని పీజీ కాలేజీ సమీపంలో పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ లింగయ్య తెలిపారు.

ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం



నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని మొండి గౌరెల్లి గ్రామంలో మహజన్ సంపర్క్ అభియాన్ తెలంగాణ పేరుతో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. నాయకులు మర్రిపల్లి అంజయ్య యాదవ్, ఉప సర్పంచ్ మేకల యాదగిరి రెడ్డి, వార్డు సభ్యులు అంజమ్మ, కొంటె పాండు యాదవ్, ఎలిమినేటి శ్రీనివాస్ రెడ్డి, సోమశేఖర్, రాజశేఖర్, రవి, యాదయ్య, గుడాల వెంకటేష్, శెట్టిపల్లి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయం అమరవీరుల త్యాగఫలం

- ఎంపీపీ బట్టు లలిత రమేష్



నవతెలంగాణ - మర్పల్లి

తెలంగాణ ఉద్యమంలో అమరవీరుల త్యాగ ఫలం చిరస్మరణీయమని ఎంపీపీ బట్టు లలిత రమేష్ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం, ఆయా గ్రామ పంచాయతీల్లో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ అనిత, జడ్పీటీసీ మధుకర్, ఎంపీడీవో రాజ మల్లయ్య, కో ఆప్షన్ సభ్యుడు సోహెల్, బట్టు రమేష్, వసంత్‌కుమార్, సూపరిం టెండెంట్ కృష్ణారావు, ఏడీఏ విజయలక్ష్మి, ఏపీవో అంజిరెడ్డి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

పట్లూరులో జరిగిన కార్యక్రమంలో ఇందిరా అశోక్, కార్యదర్శి సంతోష, అశోక్, జి.అశోక్, మోహన్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



తెలంగాణకు దశాబ్ది ఉత్సవాలు కాదు దశాబ్ది దగా

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్
- శంషాబాద్ కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-శంషాబాద్

కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో మాయమాటలతో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని దగా చేశారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న వేళ తెలంగాణ దగా పడిందని నిరసిస్తూ గురువారం శంషాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదో సంవత్సరంలో అడిగిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నదని అన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు కాదు తెలంగాణలో కేసీఆర్ దోపిడీతో దగా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నరేందర్ జల్లపల్లి నరేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డం శేఖర్‌యాదవ్, మాజీ ఉపసర్పంచ్ శంశొద్దీన్, సిహెచ్ మహేందర్ జిల్లా ఆనంద్, శేఖర్ గుప్తా, లక్ష్మయ్య, జంగిర్ బాయ్, తదితరులు పాల్గొన్నారు.

